తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 21-04-2024 | పేజీల్-12

## సంస్కరణలు..సరికొత్త ఆలోచనలు ఆయనకే సొంతం

### నాగర్ కర్నూలు అభ్యర్థి ఆర్ఎస్పీకి కేటీఆర్ ప్రశంసలు

**హైదరాబాద్,ఏప్రిల్20:** సంచలనాలకు, సంస్కరణలకు, సరికొత్త ఆలోచనలకు పెట్టింది పేరు బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నల్లమల ప్రాంతంలో పుట్టిన ఆయన తన ఆరేండ్ల పదవీకాలాన్ని వదులుకొని బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం బహుజనవాదాన్ని భుజాన ఎత్తుకొని ప్రజాసేవలోకి అడుగుపెట్టారని చెప్పారు. ఐపీఎస్‌గా పదవీలో ఉన్నప్పుడు పోలీస్ వ్యవస్థలో ఎన్నో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌కి ఆయనే ఆద్యుడని వెల్లడించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తోపాటు ఐక్యరాజ్యసమితి

మిగతా 2లో..

# ఏప్రిల్ 22న తెలంగాణ ఇంటర్ ఫలితాలు!!

**హైదరాబాద్,ఏప్రిల్20:** ఏపీ, తెలంగాణల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు ఒకట్రెండు రోజుల తేడాతో జరిగాయి. ఏపీలో ఫలితాలు వెలువడి పదిరోజులు కావస్తున్నా.. తెలంగాణలో మాత్రం ఇంటర్ ఫలితాలు ఇంకా వెల్లడి కాలేదు. ఫలితాలను విడుదల చేసేందుకు ఎన్నికల కోడ్ అడ్డం వస్తుందని భావించిన విద్యాశాఖ అధికారులు.. ఈసీ అనుమతితోనే ఫలితాలను ప్రకటించనున్నారు. ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియ ఇప్పటికే పూర్తవ్వగా.. టెక్నికల్ గా ఇంకేవైనా లొసుగులున్నాయా అని పరిశీలిస్తున్నారు. ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండియర్ ఫలితాలతో పాటు.. ఇంటర్ ఒకేషనల్ ఫస్ట్, సెకండియర్ ఫలితాలను కూడా త్వరలోనే ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 9 లక్షల 22 వేల 520 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరవ్వగా.. 4 లక్షల 78 వేల 527 మంది విద్యార్థులు ఫస్టియర్ పరీక్షలు రాశారు. మరో 4 లక్షల మందికిపైగా విద్యార్థులు సెకండియర్ పరీక్షలు రాశారు. ఏప్రిల్ 22వ తేదీన తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.



## బీఆర్ఎస్ ఫీస్ నుంచే అంతా జరిగింది..

### జైలు నుంచి సుఖేష్ చంద్రశేఖర్ మరో లేఖ

**హైదరాబాద్,ఏప్రిల్20:** మండోలి జైలు నుంచి సుఖేష్ చంద్రశేఖర్ మరో లేఖ రాశాడు. గతంలో జరిగిన నెయ్యి డబ్బాల వ్యవహారంపై లేఖలో పేర్కొన్నాడు. అరవింద్ కేజ్రీవాల్, కవిత, సత్యేంద్ర జైన్ ల గురించి కూడా అందులో ప్రస్తావిస్తూ కేంద్ర హోంమంత్రికి లేఖ ద్వారా ఫిర్యాదు చేశాడు. నెయ్యి కోడ్ లాంగ్వేజ్ ద్వారానే ముడుపులు చేతులు మారాయని లేఖలో ప్రస్తావించాడు. అయితే, నగదు సేకరణ మొత్తం హైదరాబాద్ లోని బీఆర్ఎస్ కార్యాలయం నుంచి జరిగిందని, కవిత సహకారంతోనే ఈ వ్యవహారమంతా జరిగిందని, ఇందుకు సంబంధించిన అతని వద్ద ఆధారాలు ఉన్నాయంటూ సుఖేష్ తెలిపాడు. కవిత, అరవింద్ కేజ్రీవాల్, సత్యేంద్ర జైన్, తన మధ్య జరిగిన వాట్సాప్ చాట్ కు సంబంధించి కొన్ని స్క్రీన్ షాట్లను మీకు జత చేసి పంపిస్తున్నానంటూ హోం శాఖకు రాసిన

మిగతా 2లో..

# ఉరుములు, మెరుపులతో వర్షం

### జోరువానతో చల్లబడిన నగరం



**హైదరాబాద్,ఏప్రిల్20:** కొన్ని రోజులుగా ఉక్కపోతతో అల్లాడిపోతున్న తెలంగాణ చల్లబడింది. శుక్రవారం సాయంత్రం నుంచి హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. శనివారం ఉదయం హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఓ మోసతరు వర్షం కురిసింది. దాదాపు అరగంటపాటు అక్కడక్కడా పెద్ద జల్లులు పడ్డాయి. వారం రోజుల నుంచి చెబుతున్నట్టుగానే తెలంగాణలో ఉరుమురు మెరుపులతో కూడిన వర్షం కురుస్తూనే ఉంది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని చోట్ల వడగళ్ల వాన కూడా పడుతోంది. ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న హైదరాబాద్ నగర వాసులకు కాస్త ఊరట లభించించింది. నగరంలోని పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తున్నది. రాజేంద్రనగర్, తుర్కయంజాల్, కొత్తపేట, సరూర్‌నగర్, నాగోల్, చైతన్యపురి, చంపాపేట, సైదాబాద్, శంషాబాద్, ఆదిబట్ల, చార్మినార్, నాంపల్లి, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, కాచిగూడ,

మిగతా 2లో..

# నీటి కష్టాలు గట్టెక్కించేందుకు జలమండలి శ్రీకారం

### నాగార్జున సాగర్ ఎమర్జెన్సీ పంపింగ్



**హైదరాబాద్,ఏప్రిల్20:** హైదరాబాద్ మహానగరానికి వేసవి నీటి కష్టాలు గట్టెక్కించేందుకు జలమండలి శ్రీకారం చుట్టింది. అందుకోసం నాగార్జున సాగర్ జలాశయంలో ఎమర్జెన్సీ పంపింగ్ మొదలుపెట్టింది. 10 పంపులను ఉన్నతాధికారుల సమక్షంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండీ సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. నాగార్జున సాగర్ లో నగర తాగునీటి అవసరాల దృష్ట్యా ఎమర్జెన్సీ పంపింగ్ ప్రారంభించినట్లు ఎండి తెలిపారు. అవసరమైతే, రెండో దశ అత్యవసర పంపింగ్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. నీటిలో తేలియాడే సబ్ మెర్సిబుల్ పంపుల ద్వారా నీటి సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. మే నెల 15 తేదీ నుంచి ఎల్లంపల్లి జలాశయంలో అత్యవసర పంపింగ్ ప్రారంభిస్తున్నట్లు వివరించారు. ఇదే కాకుండా.. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్, సింగూరు జలాశయాల్లో పుష్కలంగా నీరుందని, హైదరాబాద్

మిగతా 2లో..

## మోకాళ్ల యాత్ర చేసినా కేసీఆర్‌ను నమ్మరు

### రాష్ట్రంలో బిఆర్ఎస్ పని అయిపోయింది
### బీజేపీ రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్

**హైదరాబాద్,ఏప్రిల్20:** బస్సుయాత్ర కాదుకదా..మోకాలు యాత్ర చేసినా బిఆర్ఎస్‌ను, కెసిఆర్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని బీజేపీ రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. తెలంగాణను అవినీతిమయం చేసి కయుటుంబ పాలనతో అభివృద్ధిని కాలరాసిన కెసిఆర్‌ను ప్రజలు తిరస్కరించారని, ఈ ఎన్నికల తరవాత ఇక బిఆర్ఎస్ అనేది ఉండదని అన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ దూప్ ఫైటింగ్ చేసుకుంటున్నాయని లక్ష్మణ్ అన్నారు. ఇపార్టీ స్టేట్ ఆఫీస్ లో ఆయన మాట్లాడారు. బస్సు యాత్ర కాదు.. మోకాళ్ల యాత్ర



మిగతా 2లో..

## సంస్కరణలు..సరికొత్త ఆలోచనలు ఆయనకే సొంతం

మొదటిపేజీ తరువాయి..

కోసం ఒకప్పటి యుగోస్లావియాలో కూడా పని చేశారని గుర్తుచేశారు. తన సేవలకు గాను రాష్ట్రపతి పురస్కారం, యునైటెడ్ నేషన్స్ పోలీస్ మెడల్, పోలీస్ గ్యాలంట్రీ మెడల్ వంటి ఎన్నో అత్యున్నత పురస్కారాలను అందుకున్నారని తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డాక కేసీఆర్ నాయకత్వంలో జరిగిన గురుకుల విద్యావిప్లవంలో ప్రవీణ్ కుమార్ నిర్వహించిన పాత్ర అమోఘమైనదని చెప్పారు. సాంఘిక సంక్షేమ గురుకులాల ద్వారా ఎందరో బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువులు అందుకోవడానికి, ప్రతిష్టాత్మక విద్యాలయాల్లో సీట్లు సంపాదించడానికి.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో క్రీడలో రాణించడానికి తన తోడ్పాటును అందించారని తెలిపారు. ప్రవీణ్ కుమార్ ఇప్పుడు నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నారని వెల్లడించారు. సమర్థత గల నాయకులు పార్లమెంట్‌లో ఉంటే ఆ పదవికి వన్నె తేవడం ఖాయమని, మన సమస్యల పరిష్కారం తథ్యమన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గళం.. నాగర్‌కర్నూల్‌కు బలమంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కాగా, ఆరెస్ ప్రవీణ్ కుమార్‌పై బీఆర్ఎస్ పార్టీ ఓ వీడియోని విడుదల చేసింది.

## మోకాళ్ల యాత్ర చేసినా కేసీఆర్‌ను నమ్మరు

మొదటిపేజీ తరువాయి..

చేసినా కేసీఆర్ ను ప్రజలు నమ్మరని ఎద్దేవా చేశారు. ఓటర్లను కలవడంలో తమ పార్టీ అభ్యర్థులు ముందుండడంతో బీజేపీ వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నట్లు కనిపిస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీకి 12 సీట్లు వస్తాయని రాజ్ నాథ్ సింగ్ చెప్పడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ లీడర్లు జీర్ణించుకోలేక.. పత్రికల్లో శీర్షికల కోసం అవాకులు, చెవాకులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యేలను కాపాడు కునేందుకు సీఎం రేవంత్ రెడ్డి హైటెన్షన్ వైర్ లా మారాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ కు గత ఎన్నికల్లో వచ్చిన సీట్లు కూడా రావన్నారు. కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్, కమ్యూనిస్టులు ఏకమై బీజేపీని ఓడించలేరన్నారు. వికసిత తెలంగాణ పేరుతో ఒక సంకల్ప పత్రం త్వరలోనే విడుదల చేస్తామన్నారు. 100 రోజుల పరిపాలనను రెఫరెండంగా చేసుకుని 14 ఎంపీ స్థానాలు గెలుస్తామన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కేసీఆర్?తో టచ్ లో ఉన్నారని చెప్పి 24 గంటలు గడవక ముందే బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఒకరు కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. ఈ రెండు పార్టీలు కలిసి గేమ్ ఆడుతున్నాయని మండిపడ్డారు.

# ఉరుములు, మెరుపులతో వర్షం

మొదటిపేజీ తరువాయి..

ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, అశోక్‌నగర్, బాగ్లింగంపల్లి, రాంనగర్, అడిక్‌మెట్, ఖైరతాబాద్, లక్డీకపూల్, తార్నాక, ఓయూ క్యాంపస్, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, ఉప్పల్, నారాయణగూడ, హిమాయత్‌నగర్, లిబర్టీ, బషీర్‌బాగ్, లంగర్‌హౌస్, కార్వాన్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, మాదాపూర్, బడంగ్‌పేట, జల్‌పల్లిలో వర్షం కురుస్తున్నది. దీంతో నగరమంతా ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఆకాశం మేఘావృతమై ఉన్నది. శనివారం ఉదయం నుంచి చల్లని గాలులు వీస్తుండటంతో పొద్దున 7 గంటల నుంచే



సూర్యుని సెగలతోపాటు వడగాల్పులతో సతమతమవుతున్న నగర ప్రజలు ఊపిరిపీల్చుకుంటున్నారు. కాగా, భానుడి భగభగలతో రాష్ట్రమంతా నిప్పుల కొలిమిని తలపిస్తున్నది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు పెరిగాయి. వడగాలులు, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. శుక్రవారం రాష్ట్రంలోనే అత్యధికంగా మంచిర్యాలలో 45.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లో మధ్యాహ్నం వేళ రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. కొన్ని ప్రాంతాల్లో కర్ఫ్యూ వాతావరణం కనిపించింది. రాష్ట్రంలో శుక్రవారం ఒక్కరోజే వడదెబ్బ సోకి ఐదుగురు వ్యక్తులు మృత్యువాత పడ్డారు. రాబోయే రోజుల్లో గరిష్ఠంగా 2 నుంచి 3 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 22, 23 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అకడకడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ తెలిపింది. ఎండల నేపథ్యంలో మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య బయటకు వెళ్లొద్దని వైద్య, ఆరోగ్య శాఖ సూచించింది. తప్పక వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు, గర్భిణులు చాలా జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

## వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు కష్టమే

నల్గొండ,ఏప్రిల్20: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలవడం కష్టమేనని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పట్ల ఎందుకనో వ్యతిరేకత ఉన్నట్లుగా ఉందన్నారు. ఆ ఎన్నికలతో బీఆర్ఎస్ ఉనికి రాష్ట్రంలో నామమాత్రంగానే ఉండిపోతుందని అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి కష్టమే. పార్టీ నిర్మాణాత్మకంగా లేదు. గెలిచినా, ఓడినా సమీక్ష చేయలేదు. ఆరు నెలలుగా అపాయింట్‌మెంట్ అడిగినా కేసీఆర్ టైం ఇవ్వలేదు. అమిత్ ఎంపీ ఎన్నికల్లో పోటీ చేయాలని కేసీఆర్ చెప్పారు.నల్గొండ పార్లమెంట్ పరిధిలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అమిత్‌ని కలిశారు. అమిత్ పోటీ చేస్తే కొందరు సహకరిస్తామన్నారు. మరికొందరు పార్టీ మారుతామన్నారు. ఆ పరిస్థితుల్లో గెలవాలని అనుకోలేదు. ఓడినా గౌరవప్రదంగా ఉండాలనుకున్నాం. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బూతులు మాట్లాడటం సరికాదు. రాజకీయాల్లో ఇది మంచిది కాదు. ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌తో పార్టీ నష్టపోయింది. కేసీఆర్ ప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తేనే పార్టీ మనుగడ సాధ్యమవుతుంది' అని గుత్తా పేర్కొన్నారు. గుత్తా ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలు పార్టీలో చర్చనీయాంశం అవుతున్నాయి.

## బీఆర్ఎస్ ఫేస్ నుంచే అంతా జరిగింది..

మొదటిపేజీ తరువాయి..

లేఖలో సుఖేష్ చంద్రశేఖర్ పేర్కొన్నాడు. కవిత ప్రస్తుతం కస్టడీలో ఉన్న నేపథ్యంలో ఈ స్క్రీన్ షాట్లను బహిర్గతపరుస్తున్నానన్న సుఖేష్ చంద్రశేఖర్.. అరవింద్ కేజ్రీవాల్, సత్యేంద్ర జైన్ నేతృత్వంలోని ఆప్ సిండికేట్‌కు సంబంధించి తన దగ్గర ఉన్న పూర్తి సాక్ష్యాలతో తన సహకారాన్ని అందిస్తానంటూ సుఖేష్ చంద్రశేఖర్ లేఖలో ప్రస్తావించాడు.

# నీటి కష్టాలు గట్టెక్కించేందుకు జలమండలి శ్రీకారం

మొదటిపేజీ తరువాయి..

మహా నగర తాగునీటి సరఫరాకు ఎలాంటి ఢోకా లేదని స్పష్టం చేశారు. అవసరమైతే రెండు రిజర్వాయర్ల నుంచి ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా తాగునీరు అందించడానికి జలమండలి సిద్ధంగా ఉందన్నారు. నీటి వినియోగదారులందరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎండీ విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే, నాగార్జున సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 508 అడుగులకు చేరింది. నీటి మట్టం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో.. ఈ ప్రభావం హైదరాబాద్ తాగునీటి మీద పడకుండా. ఉండేందుకు ఏడేళ్ల తర్వాత అత్యవసర పంపింగ్ ప్రారంభించారు. చివరి సారిగా 2017 లో పంపింగ్ చేశారు. సాగర్ జలాశయంలోని ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు నుంచి పుట్టంగండి అప్రోచ్ కెనాల్ ద్వారా నీటిని లిఫ్ట్ చేసి, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా నీటిని సేకరిస్తున్నారు. అక్కడ నీటిని శుద్ధి చేసి.. వాటిని హైదరాబాద్ కు తరలిస్తున్నారు. ఓఆర్ఆర్ వరకు విస్తరించిన హైదరాబాద్ మహా నగర వాసుల తాగునీటి అవసరాల కోసం జలమండలి సరఫరా చేస్తోంది.

నాగార్జున సాగర్ జలాశయం, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్ %-% 1, 2, 3 ద్వారా రోజుకి 270 ఎంజీడీల నీటిని తరలిస్తోంది. ఈ లెక్కన నెలకు 1.38 టీఎంసీల నీటిని సరఫరా చేస్తుంది. అయితే ఏప్రిల్ 20వ తేదీ నాటికి నాగార్జున సాగర్ నీటి నిల్వ సామర్థ్యం 127.630 టీఎంసీ, 507.600 అడుగులు ఉంది. గతేడాది ఇదే రోజున 156.670 టీఎంసీలు, 524.000 అడుగుల నీరు ఉంది. ఈ ఏడాది నగరానికి సరఫరా చేసే సామర్థ్యం 2600 ఎంఎల్డీలకు పెంచారు. గతేడాదితో పోలిస్తే.. ఈ సంవత్సరం 175 ఎంఎల్డీల అదనపు నీటిని సరఫరా చేస్తుర్రు. ఈ నీటిని ప్రధానంగా బోర్ వెల్స్ ఎండిపోయిన ప్రాంతాల్లో సరఫరా చేస్తున్నట్లు వాటర్ వర్క్స్ అధికారులు తెలిపారు. ఈ క్రమంలోనే ఏప్రిల్15వ తేదీ నుంచి హిమాయత్ సాగర్ నుంచి అదనంగా 7 ఎంజీడీల నీటి సరఫరా చేస్తున్నట్లు జలమండలి పేర్కొంది. వచ్చే నెల 15 నుంచి మరో 30 ఎంఎల్డీల అదనపు నీరును సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది. ఇక ఏప్రిల్ 10వ తేదీ నుంచి ఉస్మాన్ సాగర్ నుంచి 5 ఎంఎల్డీల నీరు సరఫరా చేశారు. రెండు మైక్రో ఫిల్టర్స్ ను ఆక్టివేట్ చేశారు. వచ్చే నెల 5 నుంచి మరో 4 మాడ్యులర్ నీటి శుద్ధి కేంద్రాల ద్వారా 12 ఎంఎల్డీల నీటిని సరఫరా చేయనున్నట్లు హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు తెలిపింది.

## బీఆర్ఎస్ గెలవడానికి కాదు..

**డిపాజిట్లు తెచ్చుకోవడానికి పోరాటం చేయాలి**

**రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి**

హైదరాబాద్,ఏప్రిల్20: రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓడిపోయి 5 నెలలు అయినా సరే ఓటమిని ఒప్పుకోలేకపోతుందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు బీఆర్ఎస్ ప్రవర్తిస్తోందని కిషన్ రెడ్డి విమర్శించారు.



కామారెడ్డిలో కేసీఆర్ ను ఓడించింది బీజేపీనే.. ఈ విషయం కేటీఆర్ కు గుర్తులేదా? అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన గులాబీ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కుమార్తె లిక్కర్ మాఫియా కేసు, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో బీఆర్ఎస్ పార్టీ కూరుకుపోయిందని విమర్శించారు. ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని బీఆర్ఎస్ ఓట్లు అడుగుతోంది అంటూ కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిల్లో బీఆర్ఎస్ గెలవడానికి కాదు.. డిపాజిట్లు తెచ్చుకోవడానికి పోరాటం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా ప్రస్తుతం అయోమయంలో ఉందన్నారు. గ్యారంటీల పేర్లతో గారడీలు చేసి రేవంత్ రెడ్డి ఓట్లు దండుకున్నారని ఆరోపించారు. ఇప్పుడేమో ఆగస్టు 15 కల్లా హామీలను అమలు చేస్తామంటున్నారు. ఇప్పటి వరకు చేయనిది.. ఆ వెంటనే గ్యారెంటీలని అమలు చేస్తారా..? అంటూ ప్రశ్నించారు. ఆగస్టు 15 తర్వాత ప్రజలకు మొండిచేయి చూపిస్తారన్నారు. ఎన్నికల కోడ్ అయిపోగానే రుణమాఫీ చేయొచ్చు కదా.. దానికి అంత సమయం ఎందుకని ప్రశ్నించారు.దేశంలోనూ, రాష్ట్రంలోనూ అన్నింటిలో కూడా బీఆర్ఎస్ పార్టీ ముందువరుసలో ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ ఇప్పటికే రాష్ట్రంలో నిర్వహించిన ఐదు సభల్లో పాల్గొన్నారని తెలిపారు. ఎన్నికల ప్రచారంలోనూ, అభ్యర్థులను ప్రకటించడంలోనూ బీజేపీ అందరికంటే ముందు ఉందని కిషన్ రెడ్డి వెల్లడించారు.

## కరీంనగర్ లో బీఆర్ఎస్ గెలిస్తే రాష్ట్రంలో17 స్థానాలు గెలిచినట్టే

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్**

హైదరాబాద్,ఏప్రిల్20: ఆగస్ట్ లో రైతు రుణమాఫీ చేస్తా అని కాంగ్రెస్ బోగస్ మాటలు చెబుతోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందడానికి కాంగ్రెస్ పార్టీ చూస్తోందన్నారు. జూన్ లో రుణమాఫీ చేయాలని 5700కోట్ల రూపాయలు లేని ప్రభుత్వం 30 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ ఎలా చేస్తుందని ప్రశ్నించారు. ప్రజలను తిరిగి మోసం చేయాలని చూస్తోందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు లేవని.. రైతులను ఈ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. మళ్ళీ దళారి వ్యవస్థ నడుస్తోందని పేర్కొన్నారు. నామినేషన్లు మొదలు అయిన ఇంతవరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించలేదని విమర్శించారు. కరీంనగర్ లో బీఆర్ఎస్ గెలిస్తే రాష్ట్రంలో17 స్థానాలు గెలిచినట్టేనన్నారు. ఇప్పుడు కరీంనగర్ లో పోటీ చేస్తున్న అభ్యర్థుల పై ఒక్క కేస్ కూడా లేదని.. ప్రజల కోసం పోరాటం చేసిన సంజయ్ పై కేసులున్నాయన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులకి ఓడిపోతే పదవులు ఇవ్వలేదా? అవి పునరావాస కేంద్రాలా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే బీజేపీలో చేరుతానంటే తాము ప్రోత్సహించ లేదని.. బీజేపీలోకి ఎవ్వరు వచ్చినా.. రాజీనామా చేసి రావాల్సిందే నన్నారు. బీఆర్ఎస్ పార్లమెంటు ఎన్నికలలో మూడవస్థానానికి పరిమితమవుతుందన్నారు. కారు గుర్తు మీద పోటీ చేయడానికి ఎవ్వరూ ముందుకు రావడం లేదని విమర్శించారు. మాకు ప్రధాన పోటీ కాంగ్రెస్ తోనే% % వార్ వన్ సైడ్.. దేశంలో బీజేపీదే హవా చెప్పారు. కరీంనగర్ లో నన్ను ఓడగొట్టడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకటయ్యారని ఆరోపించారు. నామినేషన్ లు ప్రారంభం అయిన కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి దొరకడం లేదని దుయ్యబట్టారు. గత పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా రాలేదని.. బీజేపీని ఎదుర్కొనే దమ్ము, ధైర్యం కాంగ్రెస్ కి లేదన్నారు.

# పరిగి బార్ అసోసియేషన్ జనరల్ బాడి సమావేశం



**పరిగి, ఏప్రిల్ 20 : (ప్రజా జ్యోతి)** పరిగి అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. శ్రీనివాస్ యాదవ్, జనరల్ సెక్రెటరీ యం. భక్తకుమార్ ఆధ్యాక్షతన శనివారం జనరల్ బాడి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా పరిగి కొరకు అడిషనల్ కోర్టు అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా కోర్టు ఆవరణలో వాహనాల పార్కింగ్, అలాగే బార్ అసోసియేషన్ బిల్డింగ్ పైన ఫ్లోరింగ్, బిల్డింగ్ కు మెట్లు కట్టించవలిసిన అవసరం వుందని, పలు ముఖ్యమైన విషయాలపైన సీనియర్ అడ్వకేట్స్, జూనియర్ అడ్వకేట్స్ తో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అడ్వకేట్ అసోసియేషన్ గౌస్ పాషా, వైస్ ప్రెసిడెంట్ ఇబ్రహీంఖాన్, జాయింట్ సెక్రెటరీ రవీందర్, లైబ్రేరియన్ వేణు గోపాల్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ రాజేందర్ గౌడ్ , ట్రెజరర్ అలిముద్దీన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శివా రెడ్డి, ఆనంద్ రావు, వెంకటేశం, భాస్కర్ సీనియర్ అడ్వాకెట్స్, జూనియర్ అడ్వాకేట్స్ పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు రెండు పశువులు మృత్యువాత



**బషీరాబాద్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** సాయంత్రం పూట శనివారం రోజు వర్షంతో ఈదురు గాలులతో మెరుపులు ఉరుములతో పిడుగు పడడంతో రెండు పశువులు మృత్యువాతపడడంజరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం,వికారాబాద్ జిల్లా, బషీరాబాద్ మండలం దామర్ చెడ్, గ్రామానికి చెందిన ఆకారంబ్రహ్మం, అనే రైతువి పిడుగు పాటు తో రెండు ఆవులు ఊరు పక్కనే పొలం దగ్గర చెట్టుకింద కటేసిన ప్రాంతంలో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది, ఆరైతు దిక్కుతోచని స్థితిలో లబోదిబోమని, రోధిస్తున్నాడు, ఆ రైతుకు వెంటనే ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేయాలని కోరుచున్నారు.

## కడిచర్ల మాదారం గేట్

# వనంపల్లి ప్రశాంతంగా సాగిన కాంగ్రెస్ పార్టీ ప్రచారం

– జనాదరణ పొందుతున్న కాంగ్రెస్
పార్టీ నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్



**నవాబుపేట్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** నవబుపేట్ మండల పరిధిలోని కడిచెర్ల ,గేట్ వనంపల్లి, మాదారం గ్రామాలలో శనివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి చేవెళ్ల గడ్డపై ఘన విజయం సాధించేందుకు ఈరోజు ప్రచారం చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ యొక్క దేయమని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డ పైన రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలి అన్నారు. బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే సంక్షేమ పథకాలు అందరికీ చేరాలంటే పేదవారికి అన్ని విధాల ఆదరించాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను బట్టి ప్రజాదరణ ఆప్యాయత ఎంతో లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నవపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వెంకటయ్య, చేవెళ్ల అసెంబ్లీ యూత్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, ఆనందం, యూత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం రేవల్లి రాజేష్

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి)** చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని గెలిపించాలని రేవెల్లి రాజేష్ ప్రజలను కోరారు, శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోగల సురభి కాలనీలో ప్రచారం చేస్తూ, కరపత్రాలను పంచి ప్రజలను ఓటు వేయమని కోరారు,కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ,, రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముఖ్యమంత్రి పేదవాళ్లకు ప్రభుత్వ ఫలాలు అందే విధంగా నిరంతరం చేస్తున్నాడు.కనుక కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని కోరడం జరిగింది.రేవెల్ల రాజేష్ మాజీ డివిజన్ అధ్యక్షులు వారి ఆధ్వర్యంలో జరిగిన ప్రచారానికి ముఖ్యఅతిథిగా రవీందర్ రెడ్డి డివిజన్ ప్రెసిడెంట్ జాంగిర్ కోర్ కమిటీ సభ్యులు రాములు గౌడ్, భరత్ యాదవ్, శివ ప్రసాద్, మల్లికా, లలిత, ఇంతియాజ్, పాషా, వాహిదా, తదితరులు పాల్గొని కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకై ప్రతి ఒక్కరిని ఓటు వేయాలని ఆయన కోరారు.



## నా భార్య, పిల్లల మీద ఓట్టేసి చెబుతున్న

# నేను రంజిత్ రెడ్డి అన్న గెలుపు కోసం కృషి చేస్తా

– స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
– వికారాబాద్ బూత్ కార్యకర్తల సమావేశంలో
పాల్గొన్న వేం నరేందర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, రాంమోహన రెడ్డి





**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** తన తల్లిదండ్రులు, భార్య, పిల్లల మీద ఓట్టేసి చెబుతున్నాని తాను చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు. తాను రంజిత్ రెడ్డి గెలుపు కోసం ఈ ఎన్నికల్లో గట్టిగా పని చేస్తానని వెల్లడించారు. తమ క్యాడర్ కుడా శషబిషలు పక్కనబెట్టి పని చేస్తుందని తెలిపారు. కార్యకర్తల మనుషుల ఏమైనా చిన్న స్పర్థలు ఉంటే పక్కన బెట్టాలని సూచించారు. కాంగ్రెస్ హైకమాండ్, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు పాటించి రంజిత్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శనివారం వికారాబాద్ కాంగ్రెస్ బూత్ కార్యకర్తల సమావేశం పట్టణంలోని నర్సింగ్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో చేవెళ్ళ పార్లమెంట్ ఇంఛార్జీ వేం నరేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి, కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మలని చెప్పారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కీలకపాత్ర బూత్ స్థాయి కార్యకర్తలని చెప్పారు. ఈ ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైన్యంలో పని చేస్తున్నట్టు వ్యవహరించాలన్నారు. కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో రేవంత రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళల సంక్షేమ కోసం పెద్దపీఠ వేసిందన్నారు. రైతులకు రుణమాఫీ, మిగిలిన గ్యారెంటీలను అమలు చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ రెడ్డి, ఎంపీపీలు, జడ్పిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బీజేపీ మత రాజకీయాలు... కాంగ్రెస్ సంక్షేమ రాజకీయం: ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి దేశవ్యాప్తంగా బీజేపీ మత రాజకీయాలు చేస్తుందని... కాంగ్రెస్ మాత్రం సంక్షేమ రాజకీయం చేస్తున్నదని చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. పేదల కడుపు నింపాలని కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుంటే... బీజేపీ విభజన రాజకీయాలు చేస్తూ కల్లోలం సృష్టించాలని యత్నిస్తుందని విమర్శించారు. బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాలుగేండ్లు ఇంట్ల పండుకొని... ఇప్పుడొచ్చి తాను ఏదో చేస్తున్నాని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. తాను మాత్రం ఐదేండ్లు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్నానని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే అర్హులైన ప్రతి ఇంటికి తాను ఆరు గ్యారంటీలు తీసుకువస్తానని చెప్పారు.

# ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

– చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి

**ధారూర్ ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి)** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు వికారాబాద్ నియోజకవర్గంలోని ధరూర్ మండలంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు నిర్దేశించి మాట్లాడిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి..



సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు.ఆరు గ్యారెంటీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను చెంప దెబ్బలు కొట్టిందన్నారు. పెన్షన్లను పెంచుతామన్న సీఎం రేవంత్ రెడ్డి పాత పెన్షన్లను కూడా సరిగ్గా ఇవ్వడం లేదన్నారు.నిరుద్యోగ భృతి, కొత్త ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేశారన్నారు.రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని ఒక్క పైసా కూడా మాఫీ చేయలేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. గతంలోని కెసిఆర్ సర్కారు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆయన ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయుష్మాన్ భారత్, ఫసల్ బీమా యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి పథకాలు రాష్ట్రంలో అమలు కాలేకుండా పోయాయన్నారు.ఈ ఎన్నికల్లో తనను గెలిపించడం ద్వారా చేవెళ్ల ప్రాంతానికి పెద్ద మొత్తంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇక దేశం మొత్తంలో కూడా భారతీ-య జనతా పార్టీ హవా కొనసాగుతోందని, మరోసారి నరేంద్ర మోడీ ప్రధాని కాబోతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశ మొత్తం ఫిర్ ఏక్ బార్..మోడీ సర్కార్.. అంటూ నినదిస్తోందని,మన రాష్ట్రంలోని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు కూడా ఈసారి బిజెపికి ఓటేద్దామని నిర్ణయించుకున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ ప్రజా ఆశీర్వాద సభలో వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన బిజెపి ముఖ్య నాయకులు,కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# సత్య సాయి సేవా సమితి ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** వికారాబాద్ సత్యసాయి సేవా సమితి యువజన విభాగం ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ ఇవ్వబడుతుందని ఆ సమితి ప్రతినిధులు తెలిపారు. పదవ తరగతి చదివి పాలిటెక్నిక్ అప్లై చేసుకున్న విద్యార్థులకు ఈనెల 25వ తేదీ నుండి మే 20వ తేదీ వరకు బస్ స్టేషన్ ప్రక్కన గల శ్రీ సత్యసాయి మందిరంలో ఉచితంగా కోచింగ్ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగప రుచుకోవాలని సమితి సభ్యులు తెలియజేశారు. మిగతా వివరాలకు 9959290540, 8328268821 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న బీజేపీ




**ధారూర్ ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి)** చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న భారతీయ జనతా పార్టీ ఈసారి గెలవాలనే లక్ష్యంతో ముందుకు దూసుకుపోతుంది. ఇతర పార్టీల కంటే ముందుగా అభ్యర్థులను ప్రకటించిన బిజెపి ఇప్పటికే ప్రజా సంకల్పయాత్ర, ప్రజా ఆశీర్వాద యాత్ర అనే పేరుతో ప్రజలలోకి వెళ్లిపోయింది, మండలంలో బిజెపికి చెందిన రథాలు ప్రతిరోజు గ్రామ గ్రామాన తిరుగుతున్నాయి. ఇతర పార్టీలతో పోలిస్తే బిజెపి ప్రచారంలో దూసుకుపోతుందని చెప్పవచ్చు. ప్రజాసంకల్పయా సభ, ప్రజా ఆశీర్వాద యాత్ర పేరుతో ముందుకు సాగుతున్న బిజెపికి ప్రజల మద్దతు రోజురోజుకు పెరుగుతుంది. చిత్రాలతో కూడిన ప్రచార రథాలు గ్రామాలలో తిరుగుతున్నాయి. మొత్తం మీద మూడు పార్టీలను పరిశీలిస్తే క్షేత్రా స్థాయిలో బీజేపీ బలంగా ఉన్నట్లు స్పష్టం అవుతుంది. మరికొన్ని రోజులలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. వైపు గెలుపు పవనాలు వీస్తున్నాయని గ్రామాలలో సీనియర్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రచార రథాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య





**చేవెళ్ల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఎన్నికల ప్రచార రథాలను శనివారం చేవెళ్ల మండలం ధర్మసాగర్ బంగారు మైసమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య జండా ఊపి ప్రారంభించారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీ గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, కనీస వేతనాల మాజీ చైర్మన్ నారాయణ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నర్సింలు, బీసీ సెల్ మండల అధ్యక్షులు రాములు, మండల మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ గని, శేరి రాజు, వెంకటేష్, మహేందర్ నరేందర్, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, వంగ విష్ణువర్ధన్ రెడ్డి, ఎల్లయ్య, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిబి పాటిల్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

– బిజెపి పట్టణ అద్యక్షులు గోపనపల్లి శివశంకర్



**అందోల్, ఎప్రిల్20 (ప్రజాజ్యోతి):** దేశంలో మ–రోమారు మోడి ప్రభుత్వం ఏర్పడడం పక్కా అని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో బిబి పాటిల్ ను గెలిపించడం ద్వారానే మన ప్రాంత అభివృద్ధి సాధ్యం అవుతుందని పట్టణ అధ్యక్షులు గోపనపల్లి శివశంకర్ అన్నారు. అందోలులోని 209 బూతు పరిధిలో శనివారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా సాగింది. ఇంటింటికి వెళ్లి నరేంద్ర మోడీ ప్రభుత్వంలో ప్రజలకు అందించిన పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచి పెట్టారు. బిబిపాటిల్ ను గెలిపించుకోవడం ద్వారా రానున్న మోడీ ప్రభుత్వంలో ఈ ప్రాంతం పారిశ్రామికంగా అబివృద్ధి జరుగుతుందని ఓటర్లకు వివరిస్తూ తమ విలువైన ఓటును కమలం పూవు గుర్తుకు వేయాలని కోరారు. శనివారం అందోలులో నిర్వహించిన ప్రచారంలో పట్టణ ఉపాధ్యక్షులు రాజు, ప్రదాన కార్యదర్శి అంజనేయులు, మాజీ ప్రధాన కార్యదర్శి సుమన్, కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకటేశం, ఎసి మోర్చా అద్యక్షులు సురేష్, బూత్ అద్యక్షులు పాపయ్య, ఆర్.అనిల్, నర్సింలు, టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం తరపున అన్ని విధాలా

# కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

– చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జి రంజిత్ రెడ్డి

– కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్‌జి రంజిత్ రెడ్డికి ఓటు వేయండి

– శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంఛార్జి వి జగదీశ్వర్ గౌడ్





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని కొండాపూర్ డివిజన్ పరిధిలోన శనివారం అమర్ సొసైటీలో అనేక కాలనీ అసోసియేషన్ సభ్యులతో అల్పాహారం కార్యక్రమంలో పాల్గొన్నా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి .డాక్టర్.జి.రంజిత్ రెడ్డి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని,ప్రభుత్వం తరపున అన్ని విధాలా కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు,పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు.సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు.కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద,మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీపైనే ప్రజలందరికీ విశ్వాసం: కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి):** ప్రధాని నరేంద్ర మోడీపైనే దేశ ప్రజలందరికీ విశ్వాసం ఉందన్నారు బిజెపి చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి.రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని కోకాపేటలో నిర్వహించిన రాజ పుష్ప అట్రియా గేటేడ్ కమ్యూనిటీస్ మీటింగ్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ,అభివృద్ధి విషయంలో దేశ ప్రజలందరికీ ప్రధాని నరేంద్ర మోడీపై అనంతమైన విశ్వాసం,నమ్మకం ఉన్నాయన్నారు. ఆ నమ్మకం విశ్వాసమే ఆయనను మూడోసారి ప్రధానమంత్రి చేస్తుందని భీమా వ్యక్తం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరు గౌరవంతో జీవించడానికి నరేంద్ర మోడీ అనేక కార్యక్రమాలు చేపట్టారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో దేశంలోని వేలాది గ్రామాల్లో మరుగు దొడ్ల నిర్మాణం జరిగిందని ప్రజలంతా గౌరవంగా జీవిస్తున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు.బ్యాంకులో ఏకీకరణ,జన్ ధన్ యోజన వంటి పథకాల ద్వారా సామాన్య ప్రజలను ఆర్థిక అభివృద్ధిలో భాగం చేశారన్నారు. మోడీ అనుసరించిన ఆర్థిక విధానాలతో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు.ఒకప్పుడు పీకల్లోతు నష్టాల్లో మునిగిన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ఇవాళ వేలాది కోట్ల రూపాయల లాభంతో నడు–స్తున్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు.సామాన్యులు కూడా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెట్టడానికి మోడీ ముందు చూపు మార్గ దర్శకత కారణమన్నారు. ఇవాళ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలవడానికి మోడీ చేసిన కృషి అనంతమన్నారు.సమాజ సేవకే రాజకీయాల్లోకి.. సమాజంలోని అంతరాలను చూసే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. సక్సెస్ఫుల్ బిజినెస్ మాన్ గా పేరు తెచ్చుకున్న తాను రాజకీయాల్లోనూ సక్సెస్ అయ్యాను అన్నారు.తాను తొలిసారిగా లోక్ సభకు ఎన్నికైన సమయంలో సుమారు వందకు పైగా లోక్ సభలో ఉపన్యాసాలు ఇచ్చానన్నారు. 200 సార్లకు పైగా పార్లమెంట్ లోని వివిధ కమిటీల ముందు తన అభిప్రాయాలను విస్పష్టంగా ప్రకటించినట్లు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో తన మరోసారి చేవెళ్ల ప్రజలంతా ఆశీర్వదించి లోక్ సభకు పంపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం,కార్పొరేటర్ ఆదిత్య, పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రదీప్, గేటెడ్ కమ్యూనిటీ ప్రెసిడెంట్ సురేష్, మనోహర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వారసత్వ దినోత్సవం-2024

### - పాల్గొన్న డిహెచ్ఎటి ఛైర్మన్ మణికొండ వేదకుమార్



**హైదరాబాద్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ వారసత్వ దినోత్సవం-2024(స్మారక చిహ్నాలు, ప్రదేశాల రక్షణ కోసం అంతర్జాతీయ దినోత్సవం) బన్సీలాల్‌పేట్ స్టెప్ వెల్ వద్ద వాయిస్ ఆఫ్ హెరిటేజ్ బ్యాడ్జ్(వివోహెహెచ్ బ్యాడ్జ్) 3వ సెషన్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ శనివారం ఘనంగా నిర్వహించింది. ప్రపంచ వారసత్వ దినోత్సవ వేడుకల్లో భాగంగా బన్సీలాల్‌పేటలో స్థల సందర్శన నిర్వహించారు. వాయిస్ ఆఫ్ హెరిటేజ్ ప్రోగ్రామ్ కింద బన్సీలాల్‌పేట స్టెప్‌వెల్ పర్యటనలో ప్రఖ్యాత ఆర్కిటెక్ట్, జివిఎస్ సూర్యనారాయణ మూర్తి, మెట్లబావి వద్ద చేపట్టిన పునరుద్ధరణ పనిని విశదీకరించారు. డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్(డిహెచ్ఎటి) ఛైర్మన్ మణికొండ వేదకుమార్, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో దాని ప్రాముఖ్యతను తెలుపుతూ ప్రాజెక్ట్ వివరాలపై అంతర్దృష్టులను అందించారు. డా.వసంత్ శోభ మెట్ల బావి యొక్క చారిత్రక ప్రాముఖ్యతపై వెలుగునిస్తూ సంక్షిప్త ప్రసంగం చేశారు. స్థానిక కమ్యూనిటీకి చెందిన సీమ తన అనుభవాలను పంచుకుంది. ప్రాజెక్ట్ విజయంలో సంఘం ప్రమేయం యొక్క కీలక పాత్రను నొక్కి చెప్పింది. ఆర్.ఇందిర కొల్లితో పాదయాత్ర ముగిసింది. భారత పురావస్తు శాఖ రిటైర్డ్ డైరెక్టర్ తాహెర్, ఫోరమ్ ఫర్ బెటర్ హైదరాబాద్ నుండి, శోభాసింగ్‌తో సహా వివిధ సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ హెరిటేజ్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ భారతి హొల్లికేరి, ఐఎఎస్ రాలేకపోయినా కార్యక్రమం విజయవంతం కావాలని అమె తరపున శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్ తరాలకు సాంస్కృతిక సంపదపై అవగాహన, పరిరక్షణను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుని ఐకామోస్, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్, మరియు జేబిఆర్ కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్ సహకారంతో నిర్వహించబడిన వాయిస్ ఆఫ్ హెరిటేజ్ కార్యక్రమం నిర్వహించబడింది. బావిని ఆదర్శప్రాయంగా పరిరక్షించి, సంరక్షిస్తున్నందుకు గండిపేట సంక్షేమ సంఘం రాజశ్రీకి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# భారత దేశ వైవిధ్యత ప్రకటనలలో కనిపించటం లేదు

### - అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా

**హైదరాబాద్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** భారత దేశ వైవిధ్యత ప్రకటనలలో కనిపించటం లేదని అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఏఎస్‌సీఐ), అన్‌స్టీరియోటైప్ అలయన్స్(యూఏ) నివేదిక పేర్కొందని ఏఎస్‌ సీఈఓ, సెక్రటరీ జనరల్ మనీషా కపూర్ శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశంలో గొప్ప వైవిధ్యం, బహుళ సాంస్కృతికత ఉన్నప్పటికీ, భారత దేశంలో ప్రకటనలు ఈ విభిన్న జనాభాకు ప్రాతినిధ్యం వహించడంలో తరచుగా తక్కువగా ఉంటాయన్నారు. సౌత్ ఏషియా ఇన్‌సైట్స్ డివిజన్ కాంటర్ ఎండీ, సీసీఓ సౌమ్య మొహంతి మాట్లాడుతూ వివిధ ప్రాంతీయ లేదా ఎథ్నిక్ గ్రూపులు, విభిన్న శరీర రకాలు, చర్మపు రంగులు, వయస్సు జనాభా, ఎల్జీబీటీక్యూఐ కమ్యూనిటీ, వైకల్యాలున్న వ్యక్తుల యొక్క కనీస ప్రాతినిధ్యం లేకపోవడం గమనించ దగినదన్నారు. సుసాన్ ఫెర్గూసన్ కంట్రీ ప్రతినిధి, యూఎన్ ఉమెన్ ఇండియా మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి మహిళలచే సమావేశమై, ఇటీవల 'భారత ప్రకటనలలో ప్రధాన స్రవంతి వైవిధ్యం, సమగ్రత' పేరుతో నవీకరించబడిన నివేదికను విడుదల చేసిందన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో పరిచయ సమావేశం



**చేవెళ్ల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో 21 వ తేదీన ఆదివారం 11 గంటలకు విద్యార్థులకు పరిచయ సమావేశాన్ని ఏర్పాటు చేశామని అభ్యాసక సహాయ కేంద్రం కోఆర్డినేటర్ షేక్ మహబూబ్ తెలిపారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన నూతన విద్యార్థులకు యూనివర్సిటీ కార్యకలాపాలతో పాటు పరీక్షల నిర్వహణ ప్రాక్టికల్ నిర్వహణ విధివిధానాలు మోడల్ పేపర్ గురించి యూనివర్సిటీ యూట్యూబ్ వెబ్ రేడియో వివిధ మాధ్యమాల ద్వారా విద్యార్థులకు అందిస్తున్న సేవలు గురించి తెలియజేస్తామన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమా విద్యార్థులు ఆన్లైన్లో అసైన్మెంట్లు పంపాల్సిన విధానాన్ని తెలియజేస్తామన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా ప్రకటన ద్వారా వెల్లడించారు.

# చేవెళ్లలో ఖాళీ అవుతున్న కారు

### - బిఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చి కాంగ్రెస్ పార్టీలోకి బిఆర్ఎస్ కీలక నేతలు

### - కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరిన గుడిపల్లి రవికాంత్ రెడ్డి ఎంపీటీసీ రవీందర్ రెడ్డి ఆలూరు ఎంపీటీసీ యాదమ్మ





**చేవెళ్ల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో రోజు రోజుకు కారు ఖాళీ అవుతూనే ఉంది. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీకి వరుస షాక్ లు తగులుతూనే ఉన్నాయి. వరుస వలసలతో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ లో మరింత బలం పుంజుకుంటుంది. ఇప్పటికే బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు బిఆర్ఎస్‌ను వీడి హస్తం కండువా కప్పుకుంటున్నారు. శనివారం చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ కార్యాలయంలో చేవెళ్ల ఇంచార్జ్ బీమ్ భరత్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు గుడిపల్లి రవికాంత్ రెడ్డి మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ బక్క రెడ్డి రవీందర్ రెడ్డి ఆలూరు 2 ఎంపీటీసీ యాదమ్మ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి రంజిత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. వారితో పాటు బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్ మైనార్టీ నాయకులు మోసిన్ ఎస్సీ సెల్ నాయకులు గండు రవీందర్ మాజీ ఎంపిటిసి కుమారుడు శేఖర్ వాళ్ళ అనుచరులతో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... చేవెళ్లలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. ఎంపీ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగర వేయడానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా రవికాంత్ రెడ్డి మాట్లాడుతూ... సొంత గూటికి రావడం చాలా సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. ఎంపిటిసి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. చేవెళ్లలో రంజిత్ రెడ్డి గెలుపు కోసం అందరిని కలుపుకు పోతూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎంపీ గెలుపు కోసం పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ చింపుల సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ ఛైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సమత వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మర్పల్లి కృష్ణారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, పిఎసిఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, ఎన్ఎస్యుఐ నేషనల్ కోఆర్డినేటర్ కరుణాకర్ రెడ్డి, యాదగిరి, జనార్ధన్, ప్రశాంత్, అనంత రాములు, మాజీ ఎంపిటిసి శ్రీశైలం మాజీ ఉపసర్పంచ్ షబ్బీర్, గ్రామ అధ్యక్షుడు యాదయ్య, శ్రీనివాస్, మాణిక్యం, భాష, పాండు రాజు, రుక్కయ్య, వార్డ్ సభ్యులు వసంత, సువర్ణ, రవికుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### షాబాద్ మండలం కేసారం, కక్లూరు, కుర్వగూడ, సర్దార్ నగర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ

# అభ్యర్థి సతీమణి సీత కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంటి ఇంటి ప్రచారం





**ప్రజా జ్యోతి (20.04.2024),షాబాద్:** షాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జూరు అందుకుంది.చేవెళ్ల గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేసే దిశగా కాంగ్రెస్ నేతలు ఇంటింటి ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సతీమణి సీతా ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, అమలు చేసిన హామీలు వివరిస్తూ,,కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తమ వంతు కృషిగా నేతలందరూ కలసి కట్టుగా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట రెడ్డి, సురేందర్ రెడ్డి,ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య,గుండాల అశోక్,దండు రాహుల్, కేసారం మాజీ సర్పంచ్ చెన్నయ్య, సర్దార్ నగర్ మాజీ సర్పంచ్ స్వరూపనర్సింలు,కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు పల్లాటి అశ్విని,షాబాద్ మాజీ సర్పంచ్ తుమ్మల రవీందర్, మన్మర్రి మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మన్మర్రి వెంకట్ రెడ్డి,బోడం పహాడ్ చెన్నయ్య,శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి బాలరాజ్,తొంట వెంకటయ్య, యాదగిరి, పామెన నర్సింలు,మదూర్ మల్లేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు భద్రత కల్పించేందుకు

# డిజిటల్ అక్షరాస్యత సైబర్ క్రైమ్స్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ యువతకు భద్రత కల్పించేందుకు డిజిటల్ అక్షరాస్యత) బృందం సహకారంతో సైబరాబాద్ కమిషనరేట్ సైబర్ వాలంటీర్లు,సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్,కమీషనర్ ఆఫ్ పోలీస్,సైబరాబా అవినాష్ మొహంతి మార్గదర్శకత్వంలో, ఐపీఎస్ ,శంషాబాద్‌లోని చేగూర్‌లోని కన్హా హార్ట్‌ఫుల్ లెర్నింగ్ సెంటర్‌లో జరిగిన ఈ సెషన్‌ను సైబర్ సెక్యూరిటీ,డిజిటల్ శ్రేయస్సు యొక్క వివిధ అంశాలను కవర్ చేస్తూ ప్రత్యేకంగా 6 నుండి 10వ తరగతి విద్యార్థుల కోసం రూపొందించబడింది. సెషన్‌లో చర్చించిన ముఖ్య అంశాలు:డిజిటల్ పాదముద్రలను రక్షించడం: ఒకరి ఆన్‌లైన్ ఉనికిని నిర్వహించడం,వ్యక్తిగత సమాచారాన్ని రక్షించడం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం.సైబర్ నేరాలు,ఆన్‌లైన్ గేమింగ్ యొక్క ప్రాథమిక అంశాలు: గేమింగ్‌తో సహా ఆన్‌లైన్ కార్యకలాపాలలో నిమగ్నమైనప్పుడు సాధారణ సైబర్ బెదిరింపులు,సురక్షిత అభ్యాసాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం.పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం:యువకులపై సోషల్ మీడియా వినియోగం యొక్క సానుకూల మరియు ప్రతికూల ప్రభావాలను అన్వేషించడం మరియు బాధ్యతాయుతమైన ఆన్‌లైన్ ప్రవర్తన కోసం వ్యూహాలు.స్మార్ట్‌ఫోన్ వ్యసనం డిటాక్స్: అధిక స్మార్ట్‌ఫోన్ వినియోగం సమస్యను పరిష్కరించడం,ఆరోగ్యకరమైన డిజిటల్ జీవనశైలిని నిర్వహించడానికి చిట్కాలను అందించడం.సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ విధానం: విద్యార్థులు 1930 లేదా సైబర్ క్రైమ్.. ఇన్ పోర్టల్‌కు కాల్ చేయడం,చట్ట అమలు నుండి సహాయం కోరడం ద్వారా రిపోర్టింగ్ విధానాలతో సహా, సైబర్‌క్రైమ్‌లను ఎదుర్కొన్నప్పుడు లేదా బాధితులుగా మారినప్పుడు తీసుకోవాల్సిన చర్యల గురించి తెలియజేయడం.డిజిటల్ ప్రపంచాన్ని సురక్షితంగా,బాధ్యతాయుతంగా నావిగేట్ చేయడానికి అవసరమైన జ్ఞానం,నైపుణ్యాలతో విద్యార్థులను శక్తివంతం చేయడం ఈ సెషన్ లక్ష్యం. సైబర్ సెక్యూరిటీ,డిజిటల్ శ్రేయస్సు గురించి అవగాహన పెంచడం ద్వారా, యువకులకు సురక్షితమైన ఆన్‌లైన్ వాతావరణాన్ని పెంపొందించడానికి ఈ చొరవ ప్రయత్నిస్తుంది.ఈ కార్యక్రమంలో కె.నర్సింహ, డిసిపి – క్రైమ్స్,బి.రవీందర్ రెడ్డి,ఎసిపి,సైబర్ క్రైమ్స్, సైబరాబాద్,చంద్రకాంత్,ఎసిపి, సైబర్ క్రైమ్స్, సైబరాబాద్,కె.శ్రీనివాస్,ఇన్స్పెక్టర్, సైబర్ క్రైమ్స్,డి. అజయ్ కుమార్,ఇన్స్పెక్టర్, సైబర్ క్రైమ్స్, వై.భాను మూర్తి,సీనియర్ పై కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ, ఎస్సీ ఎస్సీ మేనేజర్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 15 ఎంపి స్థానాలు మావే..

– కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో 4గ్యారంటీలు అమలు చేసినం త్వరలో మరో రెండు

– దేశంలో కాంగ్రెస్ వస్తే జాతీయ స్థాయిలో 5గ్యారంటీలు అమలు చేస్తాం

– రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత తెస్తాం

– జాతీయ స్థాయిలో 30లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం

– వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**అందోల్, ఏప్రిల్20 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో ప్రజల ఆదరణతో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో 15 ఎంపి స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోబోతుందని వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ ధీమా వ్యక్తం చేసారు. శనివారం మెదక్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్ నామినేషన్ వేసిన సందర్భంగా నిర్వహించిన భారి ర్యాలీలో దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాల సుదీర్ఘ దొరల పాలన.. స్వేచ్ఛలేని పాలన.. దోపిడీ పాలనపై తెలంగాణ ప్రజలు తిరగబడి ప్రజాస్వామ్య బద్ధంగా ఓట్ల ద్వారా దొర పాలనకు చరమగీతం పాడి రేవంత్ నాయకత్వంలో ప్రజాపాలన సాదించుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలలో 4గ్యారంటీలు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇప్పటికే అమలు చేసినం అని, మరో రెండు హామీలు త్వరలో పూర్తిచేస్తామని మంత్రి అన్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జాతీయ స్తాయిలో 5గ్యారంటీల అమలు చేస్తాం అని, రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తాం అని, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం అమలు చేస్తాం అన్నారు. జాతీయ స్తాయిలో యువతకు 30లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని మంత్రి దామోదర పేర్కొన్నారు. గతంలో మెతుకు సీమ నుండి ఇందిరాగాంధీ పోటీ చేసి గెలిచి ప్రధాని అయ్యిందని గుర్తుచేశారు. ఇందిరమ్మను ప్రధాని చేసిన ఘనత మెతుకు సీమ ప్రజలదేనని, నేడు ఆ దిశగా మరోమారు మీ అమూల్యమైన ఓటును చేతిగుర్తుకు వేయడం ద్వారా బిసి బిడ్డ ముదిరాజ్ బిడ్డ నీలం మధు ముదిరాజ్ ను ఎంపిగా గెలిపించాలని కోరారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే కాంగ్రెస్ గెలుపు ఖాయం అయ్యిందని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సిఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మెదక్ పార్లమెంటు స్తానంతో పాటు తెలంగాణలో 15 స్తానాలు తప్పకుండా గెలుచుకుంటం అని మంత్రి దామోదర ధీమా వ్యక్తం చేసారు.

# అకాలం.. అన్నదాత కల్లోలం..

– పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి తులసి





**చేవెళ్ల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** అకాల వర్షాలకు చేవెళ్ల మండల పరిధిలోని గొల్లపల్లి కమ్మెట గ్రామాలలో నష్టపోయిన పంటలను శనివారం మండల వ్యవసాయ అధికారి తులసి రైతులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. గొల్లపల్లి రెవెన్యూ ధర్మసాగర్ గ్రామంలో బలవంత్ రెడ్డి అనే రైతు 12 ఎకరాలలో బొప్పాయి తోట పూర్తిగా ధ్వంసం అయిందని, కమ్మెట గ్రామంలో మూడు ఎకరాలలో మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. నష్టపోయిన రైతులతో మాట్లాడి పంట నష్టం అంచనా వేసి ఉన్నత అధికారులకు నివేదిక పంపించి నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని అన్నారు. రైతులు కూడా అకాల వర్షాలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ అశోక్ ఏఈఓ రమేష్ రైతులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డిని గెలిపించుకుంటాం

– టిపిసిసి కార్యవర్గ సభ్యులు ఉదయ్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి

– శంకర్పల్లి మండల పరిధిలో జోరుగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం





**శంకర్ పల్లి ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ఎంపీగా గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని టిపిసిసి కార్యవర్గ సభ్యులు ఉదయ్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి అన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా శంకర్పల్లి మండల కాంగ్రెస్ నాయకులు జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. శనివారం శంకర్పల్లి మండల పరిధిలోని గాజుల గూడ చిన్నారెడ్డి గూడెం అలంఖాన్ గూడెం గ్రామాలలో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజల మనిషిగా ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండే గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. చేవెళ్ల పార్లమెంట్లో రంజిత్ రెడ్డిని గెలిపించి చేవెళ్ల పార్లమెంటు ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు అంతా సమిష్టి కృషితో కష్టపడి రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. హస్తం పేదల నేస్తం అని హస్తం గుర్తుకు ఓటేసి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో గుడి మల్కాపురం మార్కెట్ మజీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి మైనార్టీ అధ్యక్షుడు మహబూబ్ హుస్సేన్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ప్రెసిడెంట్ ప్రకాష్ గుప్తా, రవీందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, పాండు రంగారెడ్డి, శంకర్పల్లి మాజీ ఎంపీటీసీ ఎండీ ఎజాస్, ఎండీ తఫిక్, నసురుద్దీన్, సి హెచ్ మల్లేష్ ,ప్రశాంత్, శంకర్పల్లి మున్సిపల్ కౌన్సిలర్స్ రాములు, శ్రీనాథ్, శంకర్పల్లి మాజీ సర్పంచ్ శ్రీధర్, చిన్న శంకర్పల్లి కృష్ణారెడ్డి, రాజేష్, దుర్గాప్రసాద్, శ్రీకాంత్ ముదిరాజ్, అమృత మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా గ్రామాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ తదితరులు పాల్గొన్నారు.

# మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీకి వేయండి..

– పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించండి..

– కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆల్విన్ కాలనీ డివిజన్ తరపున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడానికి 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు సంజీవ రెడ్డి మరియు బి. కృష్ణ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్లో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి రంజిత్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ మరియు బస్తి కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## చేవెళ్ల గడ్డపై మూడో సారి హ్యాట్రిక్‌గా బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

– శేరిలింగంపల్లి గడ్డ బీఆర్ఎస్ పార్టీ అడ్డా

– ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో వారి నివాసంలో జరిగిన సమావేశంలో చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కార్పొరేటర్లు హమీద్ పటేల్, రాగం నాగేందర్ యాదవ్,జూపల్లి సత్యనారాయణ, నార్నే శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ సాయి బాబా,ఆయా డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, అధ్యక్షులతో కలిసి సమీక్షా సమావేశం జరిపిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ ,కార్పొరేటర్లు, వారంతా ముక్తకంఠంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు.రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ప్రచార సరళి విధివిధానాల పై చర్చించడం జరిగినది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని,కేసీఆర్ గారిని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దాం అని, అందరిని సమన్వయం చేసుకుంటూ ప్రజలలోకి వెళ్లాలని,ప్రతి గడప గడప కి వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ? కేసీఆర్ చేసిన అభివృద్ధి ని వివరిస్తూ ఓట్లు అడుగుదాం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారు అని,బీసీ అభ్యర్థి శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ నిలబెట్టడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అందరూ కలిసి కట్టుగా పనిచేసి ,సమిష్టి కృషి తో పని చేద్దాం అఖండ మెజారిటీతో గెలిపిద్దాం అని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్,మాజీ కార్పొరేటర్ రవీందర్ ముదిరాజు,గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ల అధ్యక్షులు సంజీవ రెడ్డి,రఘునాథ్ రెడ్డి , మారబోయిన రాజు యాదవ్,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్ బిఎస్ఎన్ కిరణ్ యాదవ్ ,రాజు నాయక్, లక్ష్మీనారాయణ, భాస్కర్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాల హరీష్ రావు, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్,నాయి నేనీ చంద్రకాంత్ రావు, భిక్షపతి ముదిరాజు,మోహన్ ముదిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

– పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** పార్లమెంట్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించిన 6 గ్యారంటీలు పాంచ్ న్యాయ పథకాలు అమలు చేస్తామని మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ%శీ% పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి కూకట్ పల్లి, బాలానగర్, ఫతేనగర్ డివిజన్ల లో కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, స్థానిక నాయకులు కార్యకర్తలతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలను గత ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టి కేసులు పెట్టినా అదరక బెదరక పార్టీ విజయానికి కృషి చేశారని, అలాంటి వారిని పార్టీ తప్పక గుర్తిస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళిత బంధు, రైతు నేస్తం వంటి పథకాలలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని సునీత విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకువెళ్లి పార్టీ పట్ల సానుకూలత పెంచాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాల్సిన అవసరం ఉ ఒదన్నారు. పార్టీ కోసం పనిచేసే వారు మాత్రమే ఉ ఒడాలని గ్రూపులతో తగాదాలతో పార్టీ పరువును దిగజార్చవద్దనీ హెచ్చరించారు. కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఘనమైన చరిత్ర ఉందని ఆ పార్టీ కార్యకర్తగా ఉండటం గొప్పగా భావిస్తాను అన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో 350 నుంచి 400 సీట్లు గెలిచి కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. అన్ని కులాలను, అన్ని మతాలను కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకుంటుందన్నారు. దేశ ప్రజలను బిజెపి అన్ని రకాలుగా మోసం చేసిందన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి సామాన్యుడికి అందుబాటులో లేకుండా చేసిందన్నారు. పార్టీలో ఎన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నా అందరినీ కలుపుకుని పోతామన్నారు. అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ రావాలని అందుకే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని రమేష్ కార్యకర్తలను ప్రజలను గట్టిగా కోరారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, ఏ, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూమువేణు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రచార హెూరు..కాంగ్రెస్ జోరు..

– చేవెళ్ల, తంగడపల్లి, మడికట్టులో ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం

– రంజిత్ రెడ్డితోనే చేవెళ్ల అభివృద్ధి సాధ్యం

– పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి





**చేవెళ్ల ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్లలో హస్తం పార్టీ జోరు అందుకుంది. శనివారం చేవెళ్ల మండలం మడికట్టు తంగడపల్లి చేవెళ్ల గ్రామాలలో రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఇంటింట ప్రచారం ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన వారు గ్యారెంటీలకు ఆకర్షితులై రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించారు. అలాగే కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని చేయాలని లక్ష్యంతో పార్టీ ముందుకు వెళుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, పీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గంగి యాదయ్య, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మండల ఉపాధ్యక్షుడు పాండు యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మాణిక్యం, రవీందర్ రెడ్డి, దుర్గాప్రసాద్, మల్గారి మల్లారెడ్డి, గుత్తి మల్లేష్, బండారి శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, శేఖర్ రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండంలో మేస్త్రి గల్లంతు: గజ ఈతగాలతో గాలింపు

– కన్నీరు మున్నీరైన కుటుంబ సభ్యులు

– చేవెళ్ల పిఎస్‌లో కుటుంబ సభ్యుల ఫిర్యాదు

– ఘటన స్థలాన్ని సందర్శించిన సిఐ లక్ష్మారెడ్డి







**చేవెళ్ల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పుష్కరిణి (గుండం)లో మేస్త్రి గల్లంతయ్యిండు.ఈ ఘటన చేవెళ్లలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ పుష్కరిణిలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి చెందిన ప్రకాశం జిల్లా సొంతరావ్ గ్రామానికి తానే రవి (38) బ్రతుకు దెరువు కోసం గత 20సంవత్సరం క్రితం రాజేంద్రనగర్ మండలం బండ్ల గూడ ప్రాంతంలోని కాళీ మందిర్ సమీపంలో నివాసం ఉ ఒటున్నారు. రవి తాపీ మేస్త్రి కావడంతో షాబాద్ మండలంలోని ఎట్ల ఎర్రవల్లి గ్రామంలో ఇల్లు పని గుత్తకు తీసుకొని పనిచేస్తున్నాడు.శుక్రవారం సాయంత్రం పని ముగిసాకా చేవెళ్లకు వచ్చాడు. ప్రస్తుతం కుటుంబ సభ్యులతో చేవెళ్లలో నివాసం ఉ ఒటున్న అతను పుష్కరిణిలో స్నానం చేసేందుకు వెళ్ళాడు. అతనితో పాటు మరో ఇద్దరు స్నానం కోసం గుండంలోకి దిగ్గరు గుండం ఒడ్డున స్నానం చేస్తుండగా రవి మాత్రం గుండం మధ్యలోకి వెళ్లాడు. అతనికి ఇత వచ్చినప్పటికీ ఒడ్డుకు చేరుకోలేకపోయాడు. మద్యం సేవించి ఉండడంతో దమ్ము ఆడక మునిగిపోయాడు. ఒడ్డున ఉన్న అతని కుటుంబ సభ్యులు కాపాడే ప్రయత్నం చేసిన ప్రయోజనం లేకుండ పోయింది.పక్కనే ఉన్న స్థానికులను తీసుకవెల్లే ప్రయత్నం చేశారు. జరిగినా విషయాన్ని వెంటనే చేవెళ్ల పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. పోలీసులు పలుమార్లు తెలిపిన వారు పట్టించుకోలేదని నిర్లక్ష్యంగా వ్యవహరించరని కుటుంబ సభ్యులు ఆరోపించారు.శు క్రవారం సాయంత్రం నుంచి శనివారం రాత్రి వరకు గుండం వద్ద కుటుంబ సభ్యులు రవి కోసం గాలించారు. విషయం తెలుసున్న సిఐ లక్ష్మారెడ్డి శనివారం మధ్యాహ్నం గుండం వద్దకు చేరుకొని పరిస్థితి తెలుసున్నారు. మృతదేహం పైకి తెలకపోవడంతో గజ ఈతగలను రప్పించి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి వరకు ప్రయత్నించిన మృతదేహం లభించలేదు.

## పాఠశాల సిబ్బందికి ఆర్థిక సహాయం అందించిన శ్రీరంగం ఫౌండేషన్

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి కాలనీలోని భువన విజయం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనా రాజ కుమారి గతంలో ఇద్దరు ఉపాధ్యాయులకు మరియు పాఠశాలలోని తరగతి గదులు శుభ్రం చేసే వ్యక్తికి వేతనాన్ని ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం ని కోరగా శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం మార్చి నెల వేతనాన్ని కూడా శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతులమీదుగా పాఠశాలలో అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పిడుగుపాటుకు రెండు పాడి ఆవులు మృతి



**యాచారం, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం ఓ రైతుకు తీవ్ర విషాదం మిగిల్చింది. మండల పరిధిలోని నజ్దిక్ సింగారంలో శుక్రవారం సాయంత్రం ఈదురు గాలుల భారీ వర్షానికి పిడుగు పడడంతో రైతు ఆర్ల నర్సిరెడ్డి పాడి ఆవులు మృత్యువాత పడ్డాయి. రోజు మాదిరిగా నర్సిరెడ్డి శనివారం ఉదయం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి చూడగా రెండు పాడి ఆవులు మృతి చెంది ఉ ఒడడంతో వాటిని చూసిన రైతు కన్నీటి పర్యంతమయ్యాడు. తన జీవన విధానం వ్యవసాయంపైనే ఆధారపడి ఉందని గేదెలను కోల్పోవడంతో దిక్కుతోచని పరిస్థితి నెలకొందన్నారు. మృతి చెందిన ఒక్కో పాడి ఆవు విలువ రూ. 80 వేల వరకు ఉంటుందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

# మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

– కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి దామోదర్



**అందోల్, ఏప్రిల్20 (ప్రజాజ్యోతి):** అందోల్–జోగిపేటహామున్సిపల్‌హాబీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, 16వ వార్డు కౌన్సిలర్ పడిగే సుమిత్ర, జోగిపేట చేనేతహాసంఘం మాజీ అధ్యక్షులు పడిగే సత్యం తోపాటు పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి దామోదర్ రాజనర్సింహహాపార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ ల చేరికతో బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. మెజార్టీ బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ బలం పెరిగింది. బీఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని, అందరం కలిసికట్టుగా పట్టణాన్నిహాఅభివృద్ధి చేసుకుందామని మంత్రి దామోదర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, అందోల్ –జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, డి.శంకర్, రంగ సురేష్, కే.నాగరాజు, దుర్గేష్, చందర్, హరికృష్ణ గౌడ్, కోఆప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ డి.వెంకటేశం, మాజీ వార్డ్ మెంబర్ పట్లోళ్ల ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు హనుమాన్లు, శ్రీధర్, కృష్ణ, రాజశేఖర్, వినయ్ గౌడ్, మల్లేశం, ఎర్రగోళ్ల నరేష్, మురళి, కదాల విట్టల్, మల్లేశం, మదారి శివయ్య, బాయికాడి సాయి, బీర్ల అనిల్, శివచందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల కబ్జాలను ఫోటోలను తీసిన సుదర్శన్ రెడ్డి

– మహిళల అసభ్య ఫోటోలు తీసారంటూ

సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు సృష్టించిన ల్యాండ్ మాఫియా

– భూకబ్జాలు చేసిన వారిపై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ భూముల కబ్జాలను చిత్రీకరించినందుకు ల్యాండ్ మాఫియా నడుపుతున్న పలువురు టిఆర్ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి పై మహిళల అసభ్య ఫోటోలు తీసారంటూ సోషల్ మీడియాలో తప్పులు వార్తలు సృష్టిస్తున్నారని సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సర్వే నెంబర్ 25/1, పేట్ బషీరాబాద్ లో జరుగుతున్న ప్రభుత్వ భూముల కబ్జాల పై ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల ల్యాండ్ మాఫియా పై కందాడి సుదర్శన్ రెడ్డి అనేక పిర్యాదులు చేసారు. ఇటీవల పేట్ బషీరాబాద్ సర్వే నెంబర్ 25/1 వుడ్స్ కాలనీ సమీపం లో ప్రభుత్వ భూముల కబ్జాలను ఫోటోలను తీసిన సుదర్శన్ రెడ్డి రెవిన్యూ డిపార్ట్మెంట్ కి పిర్యాదు చేసారు. ఇది తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ల్యాండ్ మాఫియా సుదర్శన్ రెడ్డి పై రెక్కీ వేసి ఏప్రిల్ 19 న మహిళలతో దాడి చేయించి, దాడి దృశ్యాలను చిత్రీకరించి, సుదర్శన్ రెడ్డి మహిళల అసభ్య ఫోటో లు తీశారు అని సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూప్ లలో వైరల్ చేసారు. బి.ఆర్.ఎస్ పార్టీ కి చెందిన క్రిశాంక్, తెలుగు స్క్రైబ్ అనే పేరు తో ఉన్న ట్విట్టర్, పేస్ బుక్ అకౌంట్ ల ద్వారా ఈ తప్పుడు వార్తలు వైరల్ చేసారు. ఏప్రిల్ 20 నాడు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో కందాడి సుదర్శన్ రెడ్డి పిర్యాదు మేరకు 341,323,504,506–2,500,%తీ/ష 34 అజూష% తో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించాలి

– మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్

– బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని విస్తృత ప్రచారం



**యాచారం, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** సుస్థిర పాలన, వికసిత భారత్ బిజెపి లక్ష్యమని మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ అన్నారు. మండల పరిధిలోని మొండి గౌరెల్లిలో శనివారం తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో భువనగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించాలని కోరుతూ ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల వద్దకు వెళ్లి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రవీందర్ మాట్లాడుతూ.. మోడీ నాయకత్వంలోనే దేశం మరింత అభివృద్ధి పథంలో పురోగమిస్తుందని మరోసారి మోడీ ప్రధాని కావాలంటే ప్రజలు బిజెపికే ఓటు వేయాలని కోరారు. కరోనా వ్యాక్సిన్, ఉచిత రేషన్, అయోధ్య రాముని దేవాలయం, ఉపాధి హామీ పథకంతో పాటు గ్రామాల్లో అభివృద్ధి పనులన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతోనే కొనసాగుతున్నాయని అన్నారు. ఎన్నికల్లో అభివృద్ధిని చూసి బిజెపికి పట్టం కట్టబెట్టాలని తెలంగాణలో అభివృద్ధి బిజెపి వల్లే సాధ్యమన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజి ఉపసర్పంచ్ మేకల యాదగిరి రెడ్డి, మహిళ మోర్చా అధ్యక్షురాలు గుర్రం శైలజ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మర్రిపల్లి మల్లేష్, మస్కూరి శశిధర్, గుడుగుంట్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**(ప్రజా జ్యోతి ఏప్రిల్20/ తలకొండపల్లి)** తలకొండపల్లి మండల పరిధి వెల్జాల్ గ్రామానికి చెందిన దుబ్బ పెద్దయ్య శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, పెంటయ్య గౌడ్, భాస్కర్, శ్రీకాంత్ యాదవ్, బుచ్చయ్య, అభిలాష్ గౌడ్, జగన్, జాఫర్, బాలస్వామి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోత్కుపల్లిని పరామర్శించిన ఎంపీ ఆర్ కృష్ణయ్య



**హైదరాబాద్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** త్రివ అనారోగ్యనికి గురై(వెల్నెస్ హాస్పిటల్ బేగంపేట)లో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులును జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవనికి ప్రతీక మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు, బీసీలకు స్థానం లేకపోవడం, చాలా భాధాకరం అన్నారు. మోత్కుపల్లి త్వరగా కోలుకోవాలని పార్థిస్తున్నానని అన్నారు.

# ఆకస్మిక తనిఖీ



**జగదేవపూర్, (ప్రజాజ్యోతి):** జగదేవ్ పూర్ మండలం తిగుల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు రికార్డులను పరిశీలించారు వైద్యులకు వైద్య సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు . సిబ్బంది సమయపాలన పాటించాలని మెరుగైన వైద్య సేవలు అందించాలని ఔట్ పేషెంట్లు అధిక సంఖ్యలో వచ్చేటట్లు రోగులకు సరైన వసతులు కల్పించాలని ఇన్ పేషెంట్లుగా ఉన్న వారిని ఎప్పటికప్పుడు మెరుగైన వైద్యం అందించాలని అంకితభావంతో చిత్తశుద్ధితో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. నిత్యము రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు. ఎప్పటికప్పుడు మెడిసిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ప్రాముఖ్యత ప్రజలకు తెలియజేయాలని ఉపాధి హామీ పనిలో పని చేసిన వడదెబ్బ తగిలే ప్రమాదంఉంది కాబట్టి ఆశ వర్కర్ల ద్వారా వారికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని సూచించారు.వారి వెంట డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్ తీగుల్ వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఏవో రవీందర్ రెడ్డి సార్ డేనియల్ సీనియర్ అసిస్టెంట్. ఫార్మసిస్టు మోహన్ రావువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్, చెత్త చెదారంపై స్పెషల్ డ్రైవ్





**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక (కుకు నూర్ పల్లి) :** రాజీవ్ రహదారికి ఇరు వైపులా ప్లాస్టిక్ కవర్లు, చెత్త చెదారం తొలగించడం జరుగుతోందని, ఇకపై వారంలో 2 రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని డివిజన్ పంచాయతి అధికారిని లత తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం, దుద్దెడ, లకుడారం, మేదిన్ పూర్ గ్రామ పంచాయతి పరిధుల్లో రాజీవ్ రహదారికి ఇరువైపులా ఆయా గ్రామ పంచాయతి సిబ్బంది చెత్త చెదారం, ప్లాస్టిక్ కవర్లు తొలగించడాన్ని ఆమె పరిశీలించి, గ్రామ సెక్రెటరీ లకు పలు సూచనలు చేశారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా ప్రారంభం నుంచి ముగింపు వరకు చెత్త చెదారం ప్లాస్టిక్ తొలగించడం జరుగుతుందని, రోడ్డుకిరువైపులా పచ్చదనం పరిశుభ్రత ఉండాలనీ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో వీర్రాజు, దుద్దెడ పంచాయతీ సెక్రటరీ చక్రపాణి, లకుడారం పంచాయతీ సెక్రటరీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కుకునూరు పల్లిలో ఘనంగా సీతారాముల రథోత్సవం



**ప్రజా జ్యోతి సిద్దిపేట కొండపాక (కుకు నూరు పల్లి ) :** సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన గరుడ సేవా రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. కుకునూరు పల్లి గ్రామ వీధులలో గరుడ వాహనం పై సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. గ్రామ ప్రజలంతా చిన్న పెద్ద తేడా లేకుండా శోభా యాత్రలో పాల్గొని రథాన్ని లాగుతూ జైశ్రీరామ్ నినాదాలు చేయడంతో రామనామస్మరణతో కుకునూరుపల్లి గ్రామం మారు మోగింది. శ్రీరామనవమిని పురస్కరించుకొని ఏటా తొమ్మిది రోజులపాటు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుంటామని భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివస్తారని ఆలయ అర్చకులు వెంకటరమణ దేశకులు తెలిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహిళలు, యువకుల కొలాటం అందరిని అబ్బుర పరిచింది. రథోత్సవంలో భాగంగా కుకునూరుపల్లి మాజీ సర్పంచ్ బోడపట్ల ఐలమ్ యాదవ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు సీతారామచంద్ర స్వాములను దర్శించుకొని మొక్కులు తీర్చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ రథోత్సవంలో మాజీ ఎఫ్డిసి చైర్మెన్ వంటెరు ప్రతాప్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పిష్క అమరెందర్, పి ఎన్ ఆర్ ట్రస్ట్ అధినేత పోల్కంపల్లి నరెందర్, ఎం పి టి సి బురమైన భూములు తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్తగా రణం శ్రీనివాస్‌గౌడ్‌ను నియమించిన మాజీ మంత్రి హరీష్‌రావు

### – ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**దౌల్తాబాద్ ఏప్రిల్ 20. ప్రజా జ్యోతి** పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి గౌరవం ఉంటుందని మాజీ మంత్రి హరీష్ రావు, దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్తగా రణం శ్రీనివాస్ గౌడ్ ను నియమించడం జరిగిందన్నారు . గత 20 సంవత్సరాల నుండి పార్టీ కోసం పని చేస్తున్న నాయకుడు, ఉద్యమకారుడు రణం శ్రీనివాస్ గౌడ్ అని అన్నారు. పార్టీ కోసం, కార్యకర్తల కోసం అన్నివేళలా అందుబాటులో ఉంటూ సేవలందించిన రణం శ్రీనివాస్ గౌడ్ సేవలను గుర్తించి దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్తగా నియమించడం జరిగిందని వారు తెలిపారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలని పేర్కొన్నారు. మామూలు కార్యకర్త నుండి దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్తగా పార్టీ గుర్తించి ఈ పదవిని అప్పగించడం జరిగింది. బీసీలకు దక్కిన గుర్తింపుగా వారుతెలిపారు. ఈ సందర్భంగా రణం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకముంచి దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్తగా నియమించినందుకు మాజీ మంత్రి హరీష్ రావు, దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. దౌల్తాబాద్ మండలంలో ఏ విధంగా కట్టుబడి పని చేశానో, అదేవిధంగా దుబ్బాక నియోజకవర్గ స్థాయిలో కూడా అదేవిధంగా పనిచేస్తానని ఆయన తెలిపారు.

# కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



**సిద్ధిపేట టౌన్ ప్రజాజ్యోతి :** పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రాహుల్ గాంధీ ప్రధాని ఖచ్చితంగా అవుతారని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ మక్సూద్ అహ్మద్ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ ధీమా వ్యక్తం చేశారు. సిద్ధిపేటలో శనివారం కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి నామినేషన్ సందర్భంగా పూజల హరికృష్ణ అత్తుఇమామ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వందలాది వాహనాల్లో భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. వాహనాలను పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ మక్సూద్ అహ్మద్ పూజల హరికృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెంచి సామాన్యుల నడిచారని అన్నారు. జన్ధన్ అంటూ మహిళల అకౌంట్లోకి డబ్బులు వేస్తామని ఆశ చూపిన మోడీ పదేళ్ల పాలనలో ఆదాని అంబానీలకు దేశాన్ని దోచి పెట్టారని అన్నారు. ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని దేశ ప్రజలు కాంగ్రెస్ వైపే చూస్తున్నారని అన్నారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు భారీ మెజారిటీతో గెలుస్తారని అన్నారు. వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నాయకులు కార్యకర్తలు ప్రతి గర్భగడపకు తీసుకువెళ్లాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల తరహాలోని మరింత మెజార్టీ వచ్చేలా అందరం సమిష్టి కృషితో కలిసి పనిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి మార్గ సతీష్ గౌడ్ ముద్దాం లక్ష్మి. కౌన్సిలర్ సాక్షి ఆనంద్ బుచ్చిరెడ్డి రియాజ్. మీసం నాగరాజు తప్పేట శంకర్ బర్మా రామచంద్రం రాములు. అంజిరెడ్డి గయాజుద్దీన్ వహాబ్ రషీద్ హర్షద్ తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రఘునందన్ రావు నోరు అదుపులో పెట్టుకోవాలి



**నంగునూరు ప్రజాజ్యోతి :**నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు మండల బీఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు నోరు అదుపులో పెట్టుకోవాలి అన్నారు. అనవసరంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పై అంబాండాలు మోపినాడు అన్నారు. రఘునందన్ రావు దుబ్బాక ఎమ్మెల్యేగా దుబ్బాక ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. దుబ్బాక ప్రజలను మోసం చేసి గెలిచిన రఘునందన్ రావు మొన్నటి ఎన్నికల్లో 50 వేల ఓట్లతో ప్రజలు ఓడగొట్టినారన్నారు. రఘునందన్ రావుకు కొనాయపల్లి దేవస్థానం అభివృద్ధి కనబడలేదా? అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, కోల రమేష్ గౌడ్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అనగోని లింగం గౌడు ఎంపీటీసీలు బాబు బెదురు తిరుపతి మాజీ సర్పంచ్ కమలాకర్ రెడ్డి సిద్దన్నపేట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు బండి మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ యూత్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**సిద్దిపేట మున్సిపాలిటీలోని 3వ వార్డ్ రంగదాంపల్లి అంబేద్కర్ యూత్ క్లబ్ నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో భాగంగా అధ్యక్షులుగా ఐరేని రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులుగా ఐరేని విజయ్, కోషాధికారిగా డబ్బెట తిరుపతి, ప్రధానకార్యదర్శి గాజుల అంకుశం , సహాయ కార్యదర్శిగా పుల్లూరి హరీష్, మరియూ సలహాదారులుగా ఇరేణి కనకయ్య, దబ్బేట దర్శన్, ఐరేణి రవీందర్, దబ్బేట శ్రీకాంత్, బాకీ నర్సింలు,లను ఎన్నుకోవడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం కోసం నిరంతరం పనిచేస్తామన్నారు.సంఘ అభివృద్ధి కోసం తొర్పడుతామని వాగ్దానం చేశారు.మా మీద నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితులు పాల్గొన్నారు.

# పురుగుల మందు సేవించి యువకుడు మృతి



**రాయపోల్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** మైనర్ బాలికను ప్రేమించి ఫోక్స్ చట్టం ప్రకారం జైలుకు వెళ్లి వచ్చి మరో మైనర్ బాలికలను ప్రేమించి మళ్లీ ఫోక్సో కేసులో జైలుకు వెళ్లాల్సి వస్తుందని భయంతో పురుగల మందు సేవించి యువకుడు మృతి చెందిన సంఘటన రాయ-పోల్ మండలం ముంగిస్ పల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండల పరిధిలోని ముంగిస్ పల్లి గ్రామానికి చెందిన సూర్న సాయిబాబు (21) తల్లిదండ్రులతో కలిసి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సాయిబాబు గత సంవత్సరం క్రితం అదే గ్రామం ముంగస్ పల్లిలో మైనర్ బాలికను ప్రేమించి ఇంట్లో నుంచి పారిపోయాడు.ఈ సంఘటనలో గజ్వేల్ పోలీస్ స్టేషన్ లోహాసాయిబాబు మీద ఫోక్సో కేసు నమోదు కాగా జైలుకు వెళ్లి వచ్చాడు. సుమారు 20 రోజుల క్రితం వర్గల్ మండల్ గుంటిపల్లి గ్రామానికి చెందిన మరో మైనర్ బాలికను ప్రేమించినాడు. ఈ అమ్మాయి కూడా మైనర్ కావడంతో గౌరరం పోలీస్ స్టేషన్ లో మళ్లీ సాయిబాబు పై ఫోక్సో కేసు నమోదయింది. ఇట్టి విషయంలో గుంటిపల్లి బాలిక తల్లిదండ్రులకు సాయిబాబుకు గొడవలు జరిగాయి. దేనితో మళ్లీ ఫోక్సో కేసులో జైలుకు వెళ్లాల్సి వస్తుందని భయపడి తీవ్ర మనస్తాపం చెంది శుక్రవారం అర్ధరాత్రి పురుగుల మందు సేవించాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిగా చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ యశోద ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మళ్లీ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి 1:00 గంటలకు మృతి చెందాడు. మృతుడి తండ్రి సూర్న పాపయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని రాయపోల్ ఎస్సై రఘుపతి తెలిపారు.

# అనుమతులు లేని డయాగ్నోస్టిక్ సెంటర్ల పై చర్యలేవి...?

– నిద్ర మత్తులో జిల్లా వైద్య శాఖ ఎస్టీ మోర్చ మండల అధ్యక్షుడు లావుడ్య రాజన్ నాయక్



**హుస్నాబాద్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** ఎలాంటి అనుమతులు లేకుండానే పట్టణ కేంద్రంలో పుట్టగొడుగుల డయాగ్నస్టిక్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారని ఎస్టీ మోర్చ మండల అధ్యక్షుడు లావుడ్య రాజన్ నాయక్ ఆరోపించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒక డయాగ్నొస్టిక్ సెంటర్ ఏర్పాటు చేయాలంటే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నుండి అనుమతులు తప్పనిసరి అన్నారు. కానీ హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో పుట్టగొడుగుల వెలిసిన డయాగ్నొస్టిక్ సెంటర్లలో అనుమతులు లేనివే అధికంగా ఉన్నాయని ఆరోపించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు రైడింగ్ చేసినప్పుడు డయాగ్నోస్టిక్ సెంటర్లు మూసేసి మరుసటి రోజు నుండి తెరు-స్తున్నారన్నారు. జిల్లా వైద్యశాఖ అధికారులు తనిఖీలు ఎప్పుడో ఒకసారి చేయడంతో ల్యాబ్ లు నడుపుతున్న వారిదే రాజ్యం అయ్యిందన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ల్యాబ్ లు నిర్వహిస్తున్న యాజమానులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వచ్చిరాని, అనుభవం లేని, అర్హతలేని ల్యాబ్ టెక్నీషియన్లచే పరీక్షలు చేపించి తప్పుడు రిపోర్టులు ఇవ్వడంతో రోగులు భయభ్రాంతులకు గురై వెంటనే పెద్ద ఆసుపత్రికి పోతే అక్కడ మాత్రం రిపోర్టులు నార్మల్ గా వస్తున్నాయన్నారు. పెద్దాసుపత్రులకు పోతే ఇవన్నీ తప్పుడు రిపోర్టులు మీకు ఎలాంటి రోగం లేదని చెబుతున్నారని తెలిపారు. అనుమతులు లేని, తప్పుడు రిపోర్టులు ఇస్తున్న డయాగ్నొస్టిక్ సెంటర్ లపై దాడులు నిర్వహించి వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

# కార్యకర్తలతో అన్యోన్యంగా ఉండే నాయకుడు పొన్నం ప్రభాకర్

– పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన బండి

– ఏం మాట్లాడుతాడో అర్థం కాని నాయకుడు బండి సంజయ్

– ప్రజా సంఘర్షణ యాత్ర, ప్రజా హితం యాత్రలో మాట్లాడిన తీరే నిదర్శనం

– రాష్ట్ర అధ్యక్షులుగా బండి సంజయ్ అమిత్ షా పాదరక్షలు మోయడం సిగ్గుచేటు

– గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే పార్లమెంట్ ఎన్నికలలో పునరావృతం

– కరీంనగర్, హుస్నాబాద్‌లో బిజెపి నాయకులకు ఎర్రగడ్డ తరహాలో ఆసుపత్రి నిర్మాణం

– హుస్నాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బంక చందు



**హుస్నాబాద్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యకర్తలతో అన్యోన్యంగా మెదిలే స్వభావం కలిగి ఉన్న నాయకుడని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంక చందు అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న కొంతమంది బిజెపి నాయకులు కరీంనగర్ పార్లమెంటు మెంబర్ అయిన మతిస్థిమితం లేని మాటలు మాట్లాడే బండి సంజయ్ కు ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఏదైతే మీరు ఇచ్చిన వినతి పత్రము ఎవరికీ ఇచ్చారు ఒకసారి ఆలోచన చేసుకోవాలని అన్నారు. మతిస్థిమితం లేని, అర్థం కాని మాటలు మాట్లాడుతున్న బండి (గుండు) సంజయ్ ను కరీంనగర్ పార్లమెంటు ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ ను ఎలాంటి అభివృద్ధి చేయని నాయకుడు మనకు వద్దు అని ఓడించారన్నారు. పొన్నం ప్రభాకర్ పై ఇచ్చిన వినతి పత్రం మీకు మతిస్థిమితం లేక ఇచ్చిన పత్రంగా మేము భావిస్తున్నాం అన్నారు. పోన్నం ప్రభాకర్ తన మాటల్లో ఎంత స్పష్టత ఉంటుందో ఎవరిని అడిగినా చెప్తారని అన్నారు. ఏం మాట్లాడుతాడో అర్థం కాని నాయకుడు బండి సంజయ్ అన్నారు. తెల్లారి లేస్తే తెలంగాణ బిల్లును, తెలంగాణ ఏర్పాటును అవమానపరిచి మోడీ భజన చేసే వ్యక్తి బండి సంజయ్ అన్నారు.రాముడైనా మీకు, మీ నాయకుడికి ఉన్న పిచ్చిని వదిలించాలని మేము ఆ రామున్ని, తెలంగాణలో ఉన్న దేవుల్ల అందరిని కోరుకుంటున్నాం అన్నారు. ప్రజా సంఘ-ర్షణ యాత్రను నీ గొడవ కోసం ఉపయోగించుకొని, ఆ యాత్రలో సీఎం కేసీఆర్ కు చర్లపల్లి, కరీంనగర్ జైల్లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించిన అని మాట్లాడడం అసలు జైలు శాఖ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉండదురాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోనే ఉ ంటదన్న విషయం తెలువని నీకు పిచ్చితనం కాదా అని నిలదీశారు. ప్రజా హితం యాత్ర అంటే ప్రజల మేలుకోరే యాత్ర అయి ఉండాలి కానీ ఈ యాత్రలో బండి సంజయ్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి పోన్నం ప్రభాకర్ తల్లి బ్రతికుండగానే ఆమె ఆత్మ శోభిస్తుందని మాట్లాడిన మాటలు పిచ్చితనానికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. బండి సంజయ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఉండి అమిత్ షా పాదరక్షలు పట్టుకొని తిరిగిన మాట వాస్తవం కాదా, పిచ్చికి నిదర్శనం కాదా అంటూ ప్రజలు ఒకసారి ఆలోచించాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కరీంనగర్ ప్రజలు ఇచ్చే తీర్పుకు మీకు దిమ్మ తిరిగి పోయి పిచ్చెక్కిన మిమ్మల్ని ప్రజల అభిప్రాయ సేకరణ మేరకు మిమ్మల్ని, మీ నాయకుడిని పిచ్చాసుపత్రిలో చేర్చేలా మేము మీకోసం కరీంనగర్, హుస్నాబాద్ హెడ్ క్వార్టర్ లో ఎర్రగడ్డ తరహాలో ఆస్పత్రిని నిర్మాణం చేపడతామని కాంగ్రెస్ పార్టీ పక్షాన బిజెపి నాయకులకు హామీ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య హుస్నాబాద్ కౌన్సిలర్స్ వల్లపు రాజు, భూక్య సరోజన, పున్న సది లావణ్య, పోతుగంటి బాలయ్య, సంఘ కుమార్, గాలిపల్లి శ్రీనివాస్, ధరావత్ తిరుపతి, లావుడియా వీరన్న నాయక్, కైలు నాయక్, రమేషు నాయక్, సోము నాయక్, పోలు సంపత్, కేశవేణి రమేష్, పూదరి శ్రీనివాస్ గౌడ్, గట్టు రాములు గౌడ్, భూపాల శ్రీనివాస్, పంగ రాకేష్, సంపతి నాయక్, చిరంజీవి ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో ఘనంగా విజనరీ లీడర్ జన్మదిన వేడుకలు

– హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాస్

**హుస్నాబాద్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదినం సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం బత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఆనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఒక్క గొప్ప విజన్ తో టెక్నాలజీ పరంగా హైటెక్ సిటీ, సైబరాబాద్ వంటివి నిర్మించి నిరుద్యోగులకు అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించాడని అన్నారు. చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధిని నేటికి రాష్ట్రంలో ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని కొనియాడారు. చంద్రబాబు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండి, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వరయోగుల శ్రీనివాస్, మండల కార్యదర్శి బత్తుల శంకర్, ఉపాధ్యక్షులు ఆకుల వెంకటేష్, నాయకులు నర్సిరెడ్డి, రాజ్ కుమార్, ఎండి హాసన్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్య మంత్రి మెదక్‌లో మరోసారి మూరత్వానికి చాటుకున్నారు

- ఇచ్చిన హామీలను నిలదీస్తే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అసహనంతో మాట్లాడుతున్నాడు
- వంద రోజుల్లో ఆరు గ్యారంటీ అమలు చేస్తానని ఇత వరకు అమలు చేయలేదు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట(గజ్వేల్) ప్రజాజ్యోతి :**సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మెదక్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ చేసిన కామెంట్స్ కి కౌంటర్ ఇచ్చారు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ సభలో మరోసారి మూర▯త్వానికి చాటుకున్నారు. అన్నారు .రైతుల కొనుగోలు కేంద్రాలలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలదీస్తే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అసహనంతో మాట్లాడుతున్నాడు అన్నారు.నీళ్ళు నిధులు అన్ని గజ్వేల్ కే నా అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్నాడు ఇప్పుడేమో గజ్వేల్ అభివృద్ధి ఇందిరాగాంధీ హయాంలో అయింది అని అంటున్నారు గజ్వేల్ కు సిద్దిపేటకు రైల్ తెచ్చింది కేసీఆర్.మూడు యూనివర్శిటీలు తెచ్చింది కేసీఆర్ అన్నారు మెదక్ జిల్లాను నేర్పాటు చేసి మంచి ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించిన ఘనత కేసీఆర్ ది..సింగూర్ జలాలను మెదక్ కే దక్కేలా చేసింది కేసీఆర్.అన్నారు సిఎం పదవిలో ఉంది స్థాయికి తగ్గట్లుగా మాట్లాడడం లేదు. అని వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదన్నారు.వంద రోజుల్లో ఆరు గ్యారంటీ అమలు చేస్తానని ఇత వరకు అమలు చేయలేదన్నారు. పార్టీలు మారిన వారిని తక్షణమే అనర్హత వేస్తామని అని రాహుల్ గాంధీ మానిఫెస్టో పెట్టారన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పార్టీలు మారిన వారికి కండువాలు కప్పుతున్నారన్నారు.అత్యధిక ఎమ్మెల్యే సీట్లు బీసీ లకు ఇచ్చిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ ది అన్నారు. వందలాది మంది భూములు లాక్కున్నాడు అని వెంకట్రామారెడ్డిని ను అంటున్నావ్.అని అలా చేస్తేనే కదా లక్షలాది ఎకరాలకు సాగు నీరు వచ్చిందన్నారు.మల్లన్నాసాగర్ కట్టడం వల్లే సాగునీరు అందుతుందన్నారు. వెంటనే రైతుల పంటలు కొనుగోలు చేయాలి.అన్నారు ఎక్కడ ఎక్కడ నష్టం జరిగింది పరిశీలించి రైతులకు ఎకరాకు 25 వేల నష్ట పరిహారం చెల్లించాలి.అన్నారు. ఉద్యోగులను కూడా ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ కలెక్టర్ మెదక్ ఎంపీ బిఆర్ఎస్ అభ్యర్థి, వెంకట్రామిరెడ్డి మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# లైంగిక వేధింపుల బాధితులకు నష్ట పరిహారం చెక్కుల పంపిణీ



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 20.** శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జడ్జి మరియు చైర్ పర్సన్ ఎస్ఎన్ శ్రీదేవి చేతుల మీదుగా లైంగికంగా వేధింపబడ్డ బాలికలకు నష్ట పరిహారం కింద 3,00,000 మరియు 2,00,000 ఫిక్స్ డిపాజిట్ చెక్కులను బాధితులకు పంపిణీ చేయడం జరిగింది. వివరాలకు వెళితే సుప్రీం కోర్ట్ ఆదేశాను సారం ఎస్ఇసి 357 ఏ బాధితుల పరిహారం కింద పిల్లలపై లైంగిక వేధింపులు ఫోక్సో చట్టం కింద నమోదైన కేసులకు ఈ పరిహారం కింద నష్ట పరిహారాన్ని జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశానుసారం బాధితులకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటి అడిషనల్ జిల్లా జడ్జి శ్రీ లాల్ సింగ్ నాయక్ గారు, సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి టి.నాగరాణి పాల్గొన్నారు.

# కల్లు డిపోలపై పోలీసుల మెరుపు దాడి




**బాన్సువాడ: ప్రజా జ్యోతి: ఏప్రిల్ 20** బాన్సువాడ మండలంలోని బుడిమి గ్రామంలో గల కల్లు దుకాణాలపై పక్క సమాచారంతో దాడులు నిర్వహించినట్లు బాన్సువాడ ఎస్సై కృష్ణ తెలిపారు. కల్లు దుకాణాలు నిర్వహిస్తున్న వారిలో మోహన్ ,జీవన్ ,ప్రవీణ్ గౌడ్ ,సత్యనారాయణ దుకాణా ల నుండి 732 లీటర్ల కల్తీ కల్లును స్వాధీనం చేసుకున్నామన్నారు. సుమారు వాటి విలువ 54,900 రూపాయల విలువ ఉంటుందన్నారు. కల్లు లో వాడే మత్తు పదార్థాలు వైట్ పెయింట్ డబ్బాలు, కుంకుడు కాయలు, చాక్రిన్ లను సీజ్ చేశామన్నారు. వారిపై కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు. ఎవరైనా కృత్తిమ కల్లును తయారు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై కృష్ణ తెలిపారు. ఎవరైనా కల్తీకల్లును విక్రయిస్తే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్సై తెలిపారు. ఆయన వెంట పోలీస్ బృందం ఉన్నారు.

# బాకి డబ్బుల కోసం బాలుడి కిడ్నాప్

- మూడు గంటల్లో కేసును చేదించిన మర్కూక్ పోలీసులు
- ముగ్గురు నిందితులు అరెస్టు
- బాలుడు సురక్షితం, టిం సభ్యులను అభినందించిన సిపి



**మర్కూక్, ఏప్రిల్20(ప్రజాజ్యోతి):** బాలుడి కిడ్నాప్ కేసును మూడు గంటల్లోనే చేదించిన మర్కూక్ పోలీసులు చేదించి ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు సిపి అనురాధ వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి. మర్కూక్ మండలం కర్కపట్ల గ్రామంలో నీ ఆస్పిరో ఫార్మా లో గత 8 సంవత్సరాలు నుండి బీహార్ కు చెందిన తబ్రీజ్ ఆలం పనిచేయడం జరుగుతుందని తెలిపారు. అతనికి ముగ్గురు కుమారులు కలరు అందులో పెద్ద కుమారుడు తావిద్ ఆలం వయస్సు 7 సంవత్సరాలు కర్కపట్ల గవర్నమెంట్ స్కూల్లో రెండవ తరగతి చదువుతున్నాడని చెప్పారు. రోజు మాదిరిగానే ఉదయం 9 గంటలకు స్కూలుకు వెళ్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్ళినాడు కానీ శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల వరకు కూడా ఇంటికి రాకపోయేసరికి వారు చుట్టుపక్కల వెతికినారని తెలిపారు. తర్వాత తన కొడుకుతో స్కూలుకు వెళ్లిన వేరే విద్యార్థులను తన కొడుకు గురించి అడగగా ఉదయం 9 గంటల సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి తన కొడుక్కి చెప్పులు కొనిస్తానని చెప్పి తనతో పాటు తీసుకువెళ్లినారని చెప్పగా వారు నాలుగు గంటలకి పోలీస్ స్టేషన్ కి వచ్చి దరఖాస్తు ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై ఎస్ఐ మర్కూక్ మధుకర్ రెడ్డి, వెంటనే కరకపట్ల గ్రామానికి వెళ్లి చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాలను చూసి ఒక గుర్తు తెలియని వ్యక్తి దాదాపు వయస్సు 20 సంవత్సరాలు ఉన్న వ్యక్తి చిన్న బాలుడిని భుజం మీద చేయి వేసి తీసుకువెళుతున్నట్టుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. తర్వాత వెంటనే పిల్లాడి తండ్రికి ఒక కొత్త నెంబర్ నుండి ఫోన్ వచ్చి తన కొడుకును కిడ్నాప్ చేయడం జరిగిందని. విడుదల చేయాలంటే 15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. దీనిపై వెంటనే మర్కూక్ ఎస్ఐ ఆధ్వర్యంలో ఒక టీమ్, గజ్వేల్ రూరల్ సిఐ ఆధ్వర్యంలో మరొక టీమ్ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ మరియు రైల్వే పోలీస్ వారు సహకారంతో సాంకేతిక ఆధారాల ద్వారా అట్టి నిందితులను సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ దగ్గర పట్టుకోవడం జరిగిందన్నారు. బాలుడిని కూడా రక్షించడం జరిగిందని, ఇట్టి కేసును కేవలం మూడు గంటలలోనే చేదించడం జరిగిందని తెలిపారు. అయితే ప్రధాన నిందితుడైన అనూప్ చౌదరి అను వ్యక్తి బాలుడి తండ్రి వద్ద గత ఎనిమిది నెలల క్రితం పని చేయడం జరిగిందన్నారు. అప్పుడు అతను ఇతనికి కొంత కొంత డబ్బు బాకీ పడడం జరిగిందని, ఎన్నిసార్లు అడిగినా కానీ అతని ఇవ్వకపోయేసరికి అతన్ని ఎలాగైనా భయపెట్టాలని ఉద్దేశంతో తన కొడుకును కిడ్నాప్ చేయడం జరిగిందని తెలిపారు. దానితోపాటు 15 లక్షలు డిమాండ్ చేయడం జరిగిందని, కిడ్నాప్ చేసి బస్సులో ఎక్కి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కి ఉదయం 11:30 సమయం వరకు చేరుకోవడం జరిగింది అక్కడే అతనికి %ూా%2 మరియు %ూా%3 కలవడంతో కిడ్నాప్ గురించి వారికి చెప్పి 15 లక్షలు వచ్చిన తర్వాత ముగ్గురం పంచుకుందామని చెప్పడంతో వారు కూడా అతనికి సహకరించడం జరిగింది. పై ముగ్గురి నిందితులను మర్కూక్ ఎస్ఐ అరెస్టు చేసి జ్యూడీషియల్ రిమాండ్ కు పంపించడం జరుగుతుందన్నారు. మూడు గంటల్లో కిడ్నాప్ కేసును చేదించడంతో సిపి సీఐ, ఎస్ఐ,పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# తరుగు పేరిటా రైతులను దోచుకుంటున్నారు

- కాంగ్రెస్ నాయకుల ఆరోపణ



**బాన్సువాడ: ప్రజా జ్యోతి: ఏప్రిల్ 20** కామారెడ్డి జిల్లా బీర్కూర్హామండల కేంద్రంలోని ఓ రైస్మిల్ తరుగు పేరిటా రైతులను దోచుకుంటున్నారని మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. శనివారం బీర్కూర్,బరంగెడ్గి, కిష్టాపూర్ గ్రామాల రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు తహసీల్దార్ లతకు వినతి పత్రం అంద చేశారు. అనంతరం రైతులుహా తహసీల్దార్హఎదుట తమ గోడును వెళ్లబోసుకున్నారు. విండో ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లు ఎందుకు ఆపి వేశారని రైతులు ప్రశ్నించారు. వెంటనే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని వారు తహసీల్దార్ను కోరారు. అనంతరం బీర్కూర్,హబరంగేడ్గి, కిష్టాపూర్ గ్రామాల రైతులు తరుగు పేరిటా తమను ఓ రైస్ మిల్ వారు మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఒకరికి వడ్లు తక్కువ వచ్చాయని,హా మరోకరివి పచ్చి వడ్లని,హామరోకరికి మరో కారణం చూపుతూ తరుగు పేరిటా తమను దోచుకుంటున్నారని రైతులు అధికారిణి ఎదుట ఆవేధన వ్యక్తం చేశారు. తమకు ధాన్యం కొనుగోళ్లలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వారు తహసీల్దార్హను కోరారు. ఈ విషయమై తహసీల్దార్హా లత మాట్లాడుతూ.. సోసైటి తూకం వేసిన ధాన్యానికి,హారైస్హామిల్హావారు తూకం వేసిన ధాన్యానికిహాతేడా వస్తుందని,హాఆ రైస్హామిల్హావారు తరుగు ఎక్కువ తీస్తున్నారనే ఫిర్యాదులు బీర్కూర్,హబరంగేడ్గి, కిష్టాపూర్ రైతులు నా దృష్టికి తీసుక వచ్చారన్నారు. ఈ విషయమై ఎఈవో ను హాధాన్యం నాణ్యతను పరిశీలించాలని సూచించామన్నారు. అదేవిధంగా తూనికలు,హా కొలతల వారికి కూడ వెరిఫికేషన్హా కోసం ఉన్నతాధికారులకు నివేధిస్తామన్నారు. ఆ రైస్హామిల్హా సైతం తాము కూడ పర్యవేక్షణ చేసి,హారైతులు చెప్పిన మాట వాస్తవమని తేలితే వారిపై చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో లత తెలిపారు.హా